డంపింగ్ యార్డును మరో చోటుకు మార్చాలి

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని డంపింగ్ యార్డును వేరే చోటికి మార్చాలని స్థానికులు కోరుతున్నారు. ఈ సందర్భంగా ఆదివారం వారు మీడియాతో మాట్లాడారు. డంపింగ్ యార్డ్‌ను కట్టింది ఒకచోట, పోసేది మరొక చోట చేస్తున్నారు. పర్వతగిరి మండల కేంద్రంలోని డంపింగ్ యార్డ్ గురించి ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా అధికారులు పట్టించుకోవడం లేదని వారు ఆరోపిస్తున్నారు. పోల్యమ్మ చెరువుకు ఆనుకొని డంపింగ్ యార్డ్ ఉండడం వలన చెరువులో నీరు కలుషితం అవుతుందని, చెత్త చెదారం ఇలా పోయడం వలన రోడ్డుమీదికి వీధి కుక్కలు ఇలా గుంజుకొని రావడం వలన రోడ్డు వెంబడి పోయే రైతులు గాని ప్రయాణికులకు గాని చాలా ఇబ్బందికరంగా ఉంటుందని తెలిపారు. దీనిలో భాగంగా బిర్యానీ సెంటర్లోని వేస్టేజ్ పదార్థాలను ఇలా రోడ్డుమీద వేయడం వలన వాహనదారులు చాలా ఇబ్బంది పడుతున్నామన్నారు. దీనిని పరిగణంలోకి తీసుకొని స్పెషల్ ఆఫీసర్లు డంపింగ్ యార్డ్ ను వేరే చోటికి మార్చాలని స్థానికులు కోరుతున్నారు.



నేడు కలెక్టరేట్‌లో ప్రజావాణి

నవతెలంగాణ-వరంగల్



ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం కలెక్టరేట్, సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా నేడొక ప్రకటనలో తెలిపారు. ఈ సోమవారం నిర్వహించే ప్రజా వాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు,అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు తదితర అధికారులు తప్పకుండా హజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు.

జీడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయంలో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించే ప్రజావాణి కార్యక్ర మాన్ని నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ అశ్విని తానాజీ వాఖేడే నేడొక ప్రకటనలో తెలిపారు.



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ ఉరుసులోని శ్రీ వెంకటేశ్వర ఉన్నత పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నాని గార్డెన్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీ వెంకటేశ్వర ఉన్నత పాఠశాలలో పని చేసిన ఉపాధ్యాయ బందం హాజరయ్యారు. 40ఏండ్ల తర్వాత పూర్వ విద్యార్థులు ఒకే చోట కలుసుకుని ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భగా పూర్వ విద్యార్థులు కోడం శ్రీధర్ మాట్లాడుతూ తమ ఉపాధ్యాయులను గౌరవించుకునే అదష్టం లభించినందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించగా వారు ఆశీస్సులు, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బలబద్ర అశోక్‌కుమార్, పిన్న రాజు, దేవసాని శ్రీరామమూర్తి, గట్టు రమణ తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని వడ్లకొండ గ్రామానికి చెందిన వల్లందాసు ఉప్పలమ్మ ఆదివారం మరణించగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య సందర్శించి అంతిమ యాత్రలో పాల్గొన్నారు. అనంతరం మతురాలి కుమారులు వల్లందాస్ లక్ష్మణ్, వల్లందాసు ఏలీయా, వల్లం దాసు వెంకన్నలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా నాయకులు జక్కీ గోపాల్,బొట్ల కనుక రాజు,బొమ్మ రవి, వశపాక రవికుమార్, సాలయ్య, గౌరారపు యుగంధర్ పాల్గొన్నారు.



సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులకు ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించిన సందర్భంగా ఆదివారం 16వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు దాసారపు సారన్న ఆధ్వర్యంలో గాంధీనగర్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షుడు సారన్న మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతుల రుణమాఫీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చక్క రమేష్, మార్త రాజశేఖర్, గొట్టిముక్కుల పరిపూర్ణ చారి, గొర్రె కరుణాకర్, గుర్రం వెంకటేశ్వర్లు, డివిజన్ మహిళా ఇంచార్జ్ పోతునూరి మౌనిక పాల్గొన్నారు.

చెన్నారావుపేట : రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించడంపై కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ వీరారెడ్డి, మాజీ సర్పంచ్ మేకల నరసయ్య, మండల ఉపాధ్యక్షుడు నన్నే బోయిన రమేష్ యాదవ్, మండల కార్యదర్శి మంచాల సదయ్య, మైనార్టీ సెల్ అధ్యక్షులు అమీర్‌ఖాన్,వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



అనుమానితులకు ఆశ్రయం కల్పించొద్దు

నవతెలంగాణ-వాజేడు

మండలంలోని బిజినేపల్లి గ్రామంలో వాజేడు ఎస్సై రుద్ర హరీష్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. కాలం చెల్లిన సిద్ధాంతాలతో అమాయక ప్రజల ప్రాణాలను పొట్టన పెట్టుకుంటున్న, విప్లవ పార్టీలకు ఎవరు సహకరించకూడదని, వారివల్ల ప్రజలకు నష్టం తప్ప లాభం లేదని, అందువల్లనే ఎవరైనా అనుమానితులు, కొత్త వ్యక్తులు గ్రామ పరిసర ప్రాంతాల్లో సంచరించినట్లతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. గ్రామంలో యువత గంజాయి, గుడుంబా, గుట్కా మహమ్మారిన పడకుండా చదువు పట్ల ద్రుష్టి పెట్టాలని సూచించారు.

పైన మెరుపులు.. లోపల ఉరుపులు

శిథిలావస్థలో హోమియోపతి ఆస్పత్రి

వర్షం కురిస్తే భవనమంతా ఉరుపే..

విలువైన మందులు,

దస్త్రాలు తడుస్తున్న దుస్థితి

భయంతో విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది



నవతెలంగాణ-వరంగల్

ఉత్తర తెలంగాణకు పెద్ద దిక్కుగా ఉన్న హోమియోపతి హాస్పటల్ పై కప్పు పరిస్థితి అత్యంత దయనీయంగా ఉంది. పదమూడు ఏండ్ల క్రితం ఈ ఆసుపత్రిని వరంగల్ మహానగర పాలక సంస్థ 23వ డివిజన్ కొత్తవాడలో అద్దె ఇంట్లో ఉండేది. కానీ అప్పటి ప్రభుత్వం హాస్పటల్ అద్దె కట్టలేని పరిస్థితిలో ఉండడంతో అక్కడి నుంచి వరంగల్ మహాత్మాగాంధీ మెమోరియల్ ఆసుపత్రి ఆవరణలోకి తరలించారు. ఇక్కడి ప్రజలకు సుమారు 13ఏండ్ల నుండి ఇక్కడి నుండే వైద్య నిపుణులు, సిబ్బంది వైద్యం సేవలు అందిస్తున్నారు. ప్రతి రోజూ ఉదయం నుండి నాలుగు గంటల వరకు విధులు నిర్వహిస్తున్నారు. ఈ ఆసుపత్రికి ఎక్కువగా కీళ్ల నొప్పులతో బాధపడుతున్న వారు, చర్మ వ్యాధులు, కిడ్నీ సంబంధిత వ్యాధులు ఉన్న వారు వచ్చి చాలా మంది వైద్య చేయించుకుంటున్నారు.

ఇది ఇలా ఉంటే ఈ ఆసుపత్రిలో ఒక డాక్టర్, ఒక పార్మశిస్ట్, ఒక అటెండర్ విధులు నిర్వహిస్తున్నారు. సుమారు అరవై మంది రోగులు ఆసుపత్రికి వచ్చి పోతుంటారు. ఇంత మంచి వైద్య సేవలు అందిస్తున్న ఆసుపత్రి పరిస్థితి మాత్రం పైన మెరుపులు లోపల ఉరుపులు ఉన్న చందంగా తయారైంది. హాస్పటల్‌పై కప్పు ఆర్‌సిసి రేకుల షెడ్డు శిథిలం అవడం వల్ల వర్షం కురిస్తే వర్షం నీరు హాస్పటల్‌లోకి రావడంతో సిబ్బందితో పాటు రోగులు కూడా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వర్షం పడితే ఎంజీఎం నుండి వచ్చిన మురుగు నీరు హోమియో ఆసుపత్రిలోకి రావడం ఈ ఆసుపత్రి మొత్తం దుర్వాసన వెదజల్లడంతో ఆసుపత్రికి వచ్చే రోగులు,ఆసుపత్రి సిబ్బంది తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఏదీ ఏమైనప్పటికీ ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, కలెక్టర్ పట్టించుకొని నూతన భవనం ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లాం : డాక్టర్ పద్మ
(హోమియోపతి ఆసుపత్రి వైద్యురాలు)

హోమియోపతి ఆసుపత్రిపై కప్పు శిలవస్థలో ఉన్నది. వర్షం పడితే ఉరవడంతో వర్షం నీళ్లతో పాటు ఎంజీఎం డ్రెయినేజి నీరు కూడా ఆసుపత్రిలోకి వస్తున్నాయి.ఈ విషయం గురించి ప్రభుత్వం దష్టికి తీసుకపోయాం. గత వరంగల్ జిల్లా కలెక్టర్‌కు ఇక్కడ పరిస్థితి తెలియజేశాం. త్వరలో ప్రత్యేక భవనాన్ని ఏర్పాట్లు చేస్తారు కావచ్చు.

బొగ్గు గనుల వేలం పాటను నిలిపేయాలి

సీపీఐ వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల రవి



నవతెలంగాణ-కాశిబుగ్గ

సింగరేణి బొగ్గు గనుల వేలం పాటను వెంటనే నిలిపివేయాలని సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల రవి డిమాండ్ చేశారు. ఆదివారం సిపిఐ నాయకుడు జన్ను రవి అధ్యక్షతన శివనగర్ లోని పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మేకల రవి మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేయాలని చూస్తుందని మండిపడ్డారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయాలని చూస్తున్న కేంద్ర ప్రభుత్వానికి కార్మికులు పోరాటాలతో తగిన బుద్ధి చెప్పాలన్నారు. ప్రధాని మోడీ మిత్రులైన ఆధాని, అంబానీ ఆస్తులను పెంచడానికి బొగ్గు బ్లాకులను వేలం వేస్తున్నారని అన్నారు. బొగ్గు బ్లాక్ లను, సింగరేణి సంస్థలను తక్షణమే ప్రభుత్వ రంగ సంస్థలకు అప్పగించాలన్నారు. వరంగల్ జిల్లాలో నూతన పరిశ్రమలు స్థాపించి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కె భాష్మియ, మండల కార్యదర్శి బస్సా రవీందర్ నాయకులు గుండె బద్రి, సంద్ర కుమార్, మేడిది అశోక్, పరికరాల రమేష్, దస్రు, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా కార్యదర్శి వెంకన్న, మల్లారెడ్డి, స్వప్న, అంజాద్, సుధీర్ పాల్గొన్నారు.

వితంతువుల పట్ల వివక్షతను రూపుమాపాలి

ఘనంగా వితంతు ఆదరణ దినోత్సవం



నవతెలంగాణ-పర్వతగిరి

సమాజంలో వితంతులపై చూపుతున్న వివక్షతను రూపుమాపేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని బాలవికాస ఏరియా కో ఆర్డినేటర్ పిట్టల రాణి కోరారు. మండలంలోని కల్ల్యాల గ్రామంలో బాలవికాస సాంఘిక స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన వితంతువుల ఆదరణ దినోత్సవం కార్యక్రమానికి ఏరియా కోఆర్డినేటర్ పిట్టల రాణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వితంతువులు భారీ ర్యాలీ చేపట్టి వితంతువులపై వివక్ష తగదని, వితంతువులను గౌరవించాలని నినాదాలు చేశారు.అనంతరం రాణి మాట్లాడుతూ భర్తను కోల్పోయి ఆవేదనలో వుండే వితంతువులను కొంతమంది చాందసవాదులు వివక్ష చూపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచం ఎంతో పురోగతి సాధించిన ఈ ఆధునిక కాలంలో ముఖ్యంగా శుభకార్యాల్లో వితంతువులను దూరం పెడుతున్నారని అన్నారు. వారిని అందరు మహిళ్లలాగే గౌరవం ఉండాలని వారి హక్కుల కోసం బాలవికాస పని చేస్తుందని అన్నారు.భర్త చనిపోయిన మహిళలు బొట్టు,గాజులు,పూలు తీసేయాల్సిన అవసరం లేదని, పూలు, గాజులు, బొట్టు అందించే కార్యక్రమాలు, ర్యాలీలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో బాలవికాస ప్రతినిధులు ఫాతిమా, అనురాధ, స్వాతి, మహిళలు పాల్గొన్నారు.

ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి



ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్

నవతెలంగాణ-ములుగు

సీఎం రేవంత్‌రెడ్డి ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జ్యోతిరెడ్డి అన్నారు. తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు మురహరి బిక్షపతి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ జిల్లా కమిటీ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జ్యోతి రెడ్డి ముఖ్యంగా అతిథితులుగా హాజరై వారు మాట్లాడారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఉద్యమకారులకు ఇచ్చిన హామీలన్నింటిని వెంటనే నెరవేర్చాలన్నారు. గత ప్రభుత్వ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో ఆ ప్రభుత్వాన్ని గద్దె దింపామని అన్నారు. ఉద్యమకారుల వల్లనే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని, ఏ పార్టీ ప్రభుత్వం ఏర్పడినా కానీ ఉద్యమకారులకు మొదటి ప్రాధాన్యత ఇస్తే ఆ పార్టీ చరిత్రలో నిలిచి పో తుందని వారు పేర్కొన్నారు. రేవంత్‌రెడ్డి ఒప్పుకున్న 250 గజాల భూమిని ఇవ్వాలని డిమాండ్ చేశారు.

అనుకున్నదొకటి.. అయిందొకటి

నవతెలంగాణ-పర్వతగిరి



వరంగల్ జిల్లా వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని తాళ్లకుంట తండాలో ఆదివారం వాంకుడోత్ మణి అనే రైతుకు వింత అనుభవం ఎదురయింది. పంట సాగుకు నీటి కొరత తీవ్రంగా వేధిస్తుండడంతో ఖర్చయినా పరవాలేదు అనుకుని ఓ బోరు వేయాలని ఆయన భావించారు. ఈ క్రమంలో రైతుకు బోరు పాయింట్ షాకిచ్చింది. తనకున్న మూడు ఎకరాల భూమిలో బోరు వేసేందుకు బోరు పాయింట్ సిద్ధం చేసి బోరు వేయగా మొదటి పాయింట్‌లో 50ఫీట్లలో బండరాయి వచ్చింది. దీంతో బోరు పడకపోవడంతో ఆ రైతు నిరాశకు గురైయ్యాడు. తదుపరి రెండో పాయింట్ బోరు వెయ్యాలని భావించగా రెండో పాయింటులో కూడా 2వందల ఫీట్లు వేసినా నీటి జాడ కాన రాలేదు. దీంతో ఇంకొంత సమయం తీసుకుని రెండో పాయింట్ బోరు కోసం మరింత లోతుగా ప్రయత్నించడం జరిగింది. ఈ నేపథ్యంలో ఒక వింత సంఘటన ఏర్పడింది. మొదటగా వేసిన బోరు పాయింట్‌లో నుంచి నీరు ఎగసిపడింది. దీంతో ఒక్కసారిగా సంభ్రమాశ్చర్యానికి గురైన రైతు మణి ఇదెక్కడి విడ్డూరం అని ఒకింత ఆశ్చర్యానికి గురయ్యాడు. అనుకున్నది ఒకటైతే అయింది.. ఒకటి అన్నట్టుగా ఈ రైతుకు ఎదురైన వింత అనుభవం ఆశ్చర్యానికి గురి చేసింది.

నేడు కలెక్టరేట్‌లో ప్రజావాణి

నవతెలంగాణ-ములుగు



ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించ నున్నామని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సోమవారం ప్రజా వాణి కార్యక్రమం కొనసా గుతుందని, సమస్యల పరిష్కారం కోసం ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీఓలు తప్పకుండా హజరు కావాలని ఆదేశించారు.

28న పాత వాహనాల విడిభాగాల వేలం

పారదర్శకంగా వేలం నిర్వహిస్తాం

జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్

నవతెలంగాణ-ములుగు



జిల్లా పోలీస్ శాఖకు సంబంధించిన నిరుపయోగంగా ఉన్న వాహనాల పాత బ్యాటరీలు, టైర్లు, వాహనాల విడి భాగాలు తదితర ఇతర వస్తువులను ఈనెల 28న వేలం వేస్తామని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ ఆదివారం తెలిపారు. వాటిని కొనుగోలు చేయుటకు ఆసక్తి కలిగిన వ్యక్తులు ఆధార్ కార్డుతో ఈ నెల 28 ఉదయం 9 గంటలకు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో హాజరు కావాల్సిందిగా పేర్కొన్నారు. ఈ కమిటీకి చైర్మన్‌గా జిల్లా అదనపు ఎస్పీ సదానందం వ్యవహరించనుండగా, నోడల్ అధికారిగా రిజర్వుడ్ ఇన్స్పెక్టర్ మోటార్ ట్రాన్స్పోర్టు అధికారిగా సంతోష్, సభ్యులుగా రిజర్వుడ్ ఇన్స్పెక్టర్ అడ్మిన్ సతీష్, ఆఫీస్ సూపరింటెండెంట్ శ్రీనివాస్‌లు వ్యవహరించనున్నారాన్నారు. సందేహాలు నివత్తికై నోడల్ అధికారికి 8712670107 కాల్ చేయాలని ఆయన కోరారు.



రక్తదానం ప్రాణదానంతో సమానం

తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి

దామెరవాయిలో మెగా రక్తదాన శిబిరం

నవతెలంగాణ-తాడ్వాయి

రక్తదానం ప్రాణదానంతో సమానమని స్థానిక ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి, జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని దామెరవాయి గ్రామంలో జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. దామరవాయి నుంచి 20 మంది, బీరెల్లి గ్రామం నుండి 10మంది, తాడ్వాయి నుండి 2 మొత్తం 32మంది మొత్తం రక్తదానం చేశారు. దీనికి ముఖ్యఅతిథిగా తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి హాజరయ్యారు. రక్తదానం చేసిన వారికి ఫ్రూట్స్, కూల్డ్రింక్స్, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదానం మరొకరికి ప్రాణదానమని అన్నారు. తల సేమియా వ్యాధిగ్రస్తులకు రక్త దానం ఎంతో ఉపయోగకరమని, ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలన్నారు. మారుమూల ప్రాంతమైన దామెరాయి గ్రామంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి విజయవంతం చేసినందుకు జ్వాల చారిటబుల్ ట్రస్ట్ కు, దామెరవాయి, బీరెల్లి, తాడ్వాయి యువతకు, గ్రామ పెద్దలకు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు కోడల నరేష్, మునిగాల రాకేష్, దామరవాయి గ్రామ యూత్ నాయకుడు కార్తీక్, గ్రామ పెద్దలు ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, మహిళలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రానికి చెందిన కే.రేవంత్ అనారోగ్యంతో బాధ పడు తుండగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు దృష్టికి రావటంతో వెంటనే ఆయన స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద (సీఎం రిలీఫ్ ఫండ్) ద్వారా చికిత్స కోసం రూ. 2,50,000 మంజూరు చేయించారు. ఈ సందర్భంగా బాధితుడి తల్లిదండ్రులు ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

స్నేహానికి మించిన ఆస్తి లేదు

- గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ కందుకూరి సంజీవ్

నవతెలంగాణ - హసన్‌పర్తి

స్నేహానికి మించిన ఆస్తి ఏదీ లేదని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ కందుకూరి సంజీవ్ అన్నారు. మండల కేంద్రంలోని జెడ్పీఎస్ఎస్ పాఠశాల ఆవరణలో 1990-91 ఎస్సెస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముందుగా అనేక కారణాలతో మృతిచెందిన పూర్వ విద్యార్థులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం భవిష్యత్తు ప్రణాళికలపై చర్చించారు. గురువులకు సన్మాన కార్యక్రమం చేయాలని సభ్యులంతా ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. అనంతరం భవిష్యత్ ప్రణాళిక రూపకల్పనకు కమిటీలు, అనుబంధ కమిటీలు ఏర్పాటు చేశారు.





కాకతీయ ఆటో యూనియన్ బోర్డు ఆవిష్కరణ

హాజరైన ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

హన్మకొండ పెట్రోల్ పంప్ సీపీ నెంబర్-1 వద్ద కాకతీయ ఆటో డ్రైవర్స్ యూనియన్ సలహాదారు చిర్ర రమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో కాకతీయ ఆటో డ్రైవర్స్ యూనియన్ బోర్డు ఏర్పాటు చేశారు. ఆదివారం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై బోర్డును ఆవిష్కరించి మాట్లాడారు. పెరిగి పోతున్న జనాభా అవసరాలను తీర్చడంలో ఆటో కార్మికులు సమాజంలో కీలకం అన్నారు. అను నిత్యం మీకు అందుబాటులో ఉంటానని, సమస్యలు ఉంటే పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పోతుల శ్రీమాన్, కాకతీయ ఆటో డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు ఎండీ అంకుశావాలి, ఉపాధ్యక్షులు ఎండీ యాసీన్, ప్రధాన కార్యదర్శి ఎండీ అక్రం, కార్యదర్శి ఎండీ మిర్జా, కోశాధికారి ఎండీ ఇక్బాల్, సహాయ కార్యదర్శి ఎండీ యాకుబ్, జిల్లా మైనారిటీ సెల్ చైర్మన్ మిర్జా అజీజుల్లా బేగ్, ఆటో యూనియన్ నాయకులు ముసుగుల దేవేందర్, రెడ్డి, రఘు, షఫీ తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్



నవతెలంగాణ -పరకాల

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం పట్టణంలోని వెలమవాడలో కాంగ్రెస్ పార్టీ పట్టణ సమన్వయ కమిటీ సభ్యులు కొలుగూరి రాజేశ్వర రావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రేగురి ప్రకాష్ రెడ్డి ఆదేశానుసారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన హామీ మేరకు ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేస్తానని తెలిపినందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిరుపతిరావు, బాపురావు, ప్రకాష్ రెడ్డి, విద్యాసాగర్‌రావు, జగన్‌రావు, మహిళా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు పలు చోట్ల విద్యుత్ అంతరాయం

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని చింతగట్టు విద్యుత్ సబ్ స్టేషన్ పరిధి పలు ప్రాంతాలలో నేడు(సోమవారం) ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మరికొన్ని ప్రాంతాలలో ఇదేరోజు సాయంత్రం 3 గంటల నుంచి రాత్రి 6.30 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని చింతగట్టు టౌన్ ఏఈ ప్రదీప్ కుమార్ ప్రకటనలో తెలిపారు. చింతగట్టు విద్యుత్ సబ్ స్టేషన్ పరిధి రామరం ప్రాంతంలోని రాధిక హాస్పిటల్, రామాలయం, సదానంద కాలనీ, అంబ కాంప్లెక్స్, దుర్గ నగర్, సంతోషిమాత టెంపుల్ కాలనీ ప్రాంతాలలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు అలాగే భీమారం ప్రాంతంలోని చర్చ్, గ్రామ పంచాయతీ, మసీదు, బొడ్రాయి, సత్యసాయి కాలనీ, బ్యాంక్ కాలనీ, కాకతీయ నగర్, గొల్లవాడ, రుద్రమదేవి కాలనీ ప్రాంతాలలో సాయంత్రం 3 గంటల నుంచి రాత్రి 6.30 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని ఏఈ ప్రదీప్ కుమార్ కోరారు.

బ్రిడ్జి పనులను బీజేపీ నాయకుల పరిశీలన



నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 56 డివిజన్ లోని జవహర్ కాలనీలో నిర్మాణంలో ఉన్న జవహర్ కాలనీ, గోపాల్పూర్ జంక్షను కలిపే బ్రిడ్జి పనులను బీజేపీ డివిజన్ నాయకులు ఆదివారం పరిశీలించి పర్యవేక్షించారు. డివిజన్ ఉపాధ్యక్షుడు లేగల శివరాం పాల్గొని మాట్లాడుతూ గత వర్షాకాలంలో పాలకుల నిర్లక్ష్యం వల్ల అనేక కాలనీలు వరద ముంపునకు నీట మునిగాయని అన్నారు. అనేక కాలనీ ల ప్రజలు అవస్థలు పడ్డారని తెలిపారు. నియోజకవర్గ ఎమ్మెల్యే, మేయర్, స్థానిక కార్పొరేటర్ ప్రజల ఇబ్బందులు దృష్టిలో పెట్టుకుని సమస్యలు పరిష్కరించాలని కోరారు. యుద్ధప్రతిపాదికన సకాలంలో బ్రిడ్జి పనులు పూర్తి చేసి ప్రజలకు ఎలాంటి ఇబందులు లేకుండా అందుబాటులో కి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి తక్కళ్లపల్లి అమతరావు, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కటకం రాజేష్, బొద్దిరెడ్డి సురేందర్ రెడ్డి, కోటగిరి నరేందర్, మధు, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతు 'రుణమాఫీ' నిర్ణయం చారిత్రాత్మకం

- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా











రైతలకు రూ.2 లక్షలు రుణమాఫీ ఏకకాలంలో చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమమార్క చిత్ర పటాలకు పాలాభిషేకం చేసారు. అనంతరం ఆయన మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.లక్ష 6 విడతలుగా చేసారని, పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం రుణమాఫీ విషయంలో రైతులను మోసం చేసిందన్నారు. రుణ మాఫీ చేస్తే రాజీనామా చేస్తానన్న మాజీ మంత్రి హరీష్‌రావు సిద్ధంగా ఉండాలని అన్నారు. వరంగల్ జిల్లా డీసీసీ అధ్యక్షురాలు, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, తెలంగాణ మలిదశ ఉద్యమకారులు రహీ మున్నీసా బేగం, టీపీసీసీ కార్యదర్శి ఈవి శ్రీనివాస్‌రావు, కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు పోతుల శ్రీమాన్, సయ్యద్ విజయ రజాలి, మామిండ్ల రాజు, చీకటి శారద ఆనంద్,సీనియర్ నాయకులు సురేందర్‌రెడ్డి, మరుపాటి వంశీరెడ్డి, నసీం జాహన్, వీరగంటి రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ప్రయోజనం చేకూరేలా...

రైతులకు ప్రయోజనం చేకూరేలా నిర్ణయాలు తీసుకుని అమలు చేయగలిగే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు పింగిలి వెంకట రామ నర్సింహారెడ్డి అన్నారు. ఎర్రగట్టుగుట్ట కూడలిలో ముఖ్యమంత్రి, మంత్రులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం వెంకట రామ నర్సింహారెడ్డి మాట్లాడుతూ... రైతులకు ఒకేసారి 2 లక్షల రుణమాఫీ చేయడానికి మంత్రివర్గం ఆమోదం తెలిపినందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు, మంత్రులకు, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేస్తుంటే దానిని ఓర్వలేని బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజలను రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యానించడం సరికాదన్నారు. త్వరలో మహిళలకు రూ.2500 ఇచ్చే కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, ఎంపీపీ కేతపాక సునీత, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగళ్ళపల్లి తిరుపతి, కిసాన్ సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు చరణ్, ఒకటో డివిజన్ అధ్యక్షుడు చిర్రా నరేష్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జోరిక పూలక్క, బీసీ సెల్ అధ్యక్షుడు నక్క రవి, తదితరులు పాల్గొన్నారు.

రైతు రుణమాఫీ నిర్ణయం చారిత్రాత్మకం

శాయంపేట : తెలంగాణ రాష్ట్ర రైతులకు ప్రభుత్వం ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ నిర్ణయం తీసుకోవడం చారిత్రాత్మకమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. రైతు రుణమాఫీకి క్యాబినెట్ ఆమోదం తెలపడాన్ని హర్షిస్తూ ఆదివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల కిసాన్ సెల్ మండల అధ్యక్షులు ప్రపంచ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. బుచ్చిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్ట్ర ఖజానాను కొల్లగొడితే, సీఎం రేవంత్ రెడ్డి నేతత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిన పెడుతున్నారని అన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం రుణమాఫీ నిర్ణయం తీసుకున్నారన్నారు. కాంగ్రెస్ మండల నాయకులు చిందం రవి, చిట్టి రెడ్డి రాజిరెడ్డి, దుబాసి కష్ణమూర్తి, ఎండి వలి హైదర్, మారేపల్లి రవీందర్, కట్టయ్య, చింతల రవిపాల్, రాజు, శ్రీనివాస్, కుమారస్వామి, రాజేందర్, వీరన్న సదయ్య పాల్గొన్నారు.

సీఎం డిప్యూటీ సీఎంకు పాలాభిషేకం

ఎన్జీఓస్ కాలనీ : తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీకి రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సందర్భంగా సీఎంకు డిప్యూటీ సీఎంకు 47వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. ఆదివారం బోడ గుట్టలో 47వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ డివిజన్ మాజీ అధ్యక్షులు దొంగల కుమార్‌యాదవ్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. బీసీ సెల్ రాష్ట్ర సమన్వయకర్త ఇప్ప శ్రీకాంత్ 47వ డివిజన్ అధ్యక్షులు షేక్, కాం గ్రెస్ సీనియర్ నాయకులు, మైసారపు సిరి లారెన్స్, డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని మాట్లాడారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. 47వ డివిజన్ మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ బిలాల్, కొమురవెల్లి రమేష్, భూషపాక శ్రీనివాస్, మహమ్మద్ అలీమ్, బండారి రాజేందర్ బోడగుట్ట ప్రాంతా రైతులు సదానందం పాల్గొన్నారు.

అన్నదాతల శ్రేయస్సే కాంగ్రెస్ లక్ష్యం

నడికూడ : తెలంగాణ వ్యవసాయ చరిత్రలో నిలిచిపోయే విధంగా ఇచ్చిన హామీ మేరకు రైతులకు ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేసి, రైతుల శ్రేయస్సే కాంగ్రెస్ లక్ష్యం అని నిరూపించిందని కాంగ్రెస్ పార్టీ నడికుడ మండల ప్రధాన కార్యదర్శి మలహాల్ రావు, క్లస్టర్ ఇంచార్జ్ పాడి ప్రతాప్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు పర్నెం తిరుపతి రెడ్డి అన్నారు. ఆదివారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశానుసారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. రాబోయే రోజుల్లో బడుగు బలహీన వర్గాలు, రైతులు, ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని కోరారు. జెడ్పీటీసీ సుమలత కర్ణాకర్, గ్రామ కమిటీ అధ్యక్షులు తాళ్ల నవీన్, నడికుడా మండల యూత్ అధ్యక్షులు అప్పం కుమారస్వామి, పరకాల బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్ల చిన్ని, ఎస్సీ సెల్ అధ్యక్షులు శనిగరం సాంబయ్య, ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి దుప్పటి సదానందం, గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి జీల శ్రీనివాస్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు నీరటి రజిత, మహానాడు అధ్యక్షుడు నిరటి రాములు, రావుల సురేష్, మాజీ జడ్పీటీసీ భిక్షపతి, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రశాంత్ పాల్గొన్నారు.

దేశంలో మీడియా వేగంగా ఎదుగుతోంది

- కేయూ దూర విద్యా కేంద్రం డైరెక్టర్ ప్రొఫెసర్ రామచంద్రం

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా



ప్రపంచంలో మిగతా దేశాలతో పోలిస్తే భారతదేశంలో మీడియా చాలా వేగంగా ఎదుగుతుందని కాకతీయ విశ్వవిద్యాలయం దూర విద్యా కేంద్రం డైరెక్టర్ ప్రొఫెసర్ వల్లాల రామచంద్రం అన్నారు. ఆదివారం దూరవిద్య కేంద్రంలోని జర్నలిజం (రెగ్యులర్) విభాగంలో 2022 -2024 విద్యా సంవత్సరం విద్యార్థుల వీడ్కోలు సమావేశం జరిగింది. కాకతీయ విశ్వవిద్యాలయం జర్నలిజం విభాగం అధిపతి డాక్టర్ సంగాని మల్లేశ్వర్ అధ్యక్షత వహించారు.

ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం ముఖ్యఅతిథిగా పాల్గొని మా ట్లాడారు. జర్నలిస్టులు సమాజంలో చోటు చేసుకున్న పరిణామాలను ఉన్నది ఉన్నట్టుగా రాయాలని సూచించారు. జర్నలిజం విద్యార్థులకు మీడియా యూనిట్‌తో పాటు,స్పోకెన్ ఇంగ్లీష్ ల్యాబ్ తో పాటు, దూరవిద్య కేంద్రం గ్రంథాలయంలో వినియోగించు కునేలా సంబంధిత దూరవిద్యా కేంద్రం అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామన్నారు. ఈ సౌకర్యాన్ని జర్నలిజం విద్యార్థులు వినియోగించుకోవాలని అన్నారు. దేశంలో జర్నలిస్టులకు సామాజిక బాధ్యత ఉందని, సమాజంలో జరిగే సంఘటనలు పరిణా మాలను ఆకలింపు చేసుకొని వాస్తవాల ప్రతిపాదికన వార్తలు రాయాలని అన్నారు. గొంతులేని వారి గొంతుకగా మీడియా పని చేయాలని అన్నారు. కేయూ, జర్నలిజం విభాగాధిపతి డాక్టర్ సంగని మల్లేశ్వర్ మాట్లాడుతూ జర్నలిజం ఇప్పుడు కొంత మంది పెట్టుబడిదారుల చేతుల్లో ఉందని,కొన్ని మీడి యా సంస్థలు పెట్టుబడికి కట్టు కథల వార్తలు రాస్తు న్నాయని విమర్శించారు. జర్నలిజం విభాగం అధిపతి డాక్టర్ సంగాని మల్లేశ్వర్ చెప్పారు మాట్లాడుతూ... గతంతో పోలిస్తే ఇప్పుడు ఉద్యోగ అవకాశాలు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో వస్తున్నాయని, రెగ్యులర్ దూరవిద్య కేంద్రాల్లో కూడా జర్నలిజం కోర్సులలో అడ్మిషన్లు పెరిగాయ న్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో జర్నలిజం విభాగం అధ్యాపకులు కంజర్ల నరసింహా రాములు, డాక్టర్ డి.శ్రీకాంత్ యాదవ్, డాక్టర్ వంగాల సుధాకర్, పెరుమాండ్ల వెంకటేశ్వర్లు, దూరవిద్యా కేంద్రం ఫ్యాకల్టీ మోటె చిరంజీవి, విద్యార్థి నాయకులు సురేష్, మానస,శివకృష్ణ, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్యమించాలి

- గ్రామీణ పేదల సంఘం

నవతెలంగాణ-వేలేరు



భూమి, ఇండ్ల స్థలాల వంటి ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్యమించాలని గ్రామీణ పేదల సంఘం ప్రజలకు పిలుపునిచ్చింది. ఆదివారం హన్మకొండ జిల్లా వేలురు మండలం కన్నారంలో ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు పడిగ ఎర్రయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్నెబోయిన వెంకటాద్రి హాజరు కాగా పడిగ ఎర్రయ్య మాట్లాడారు. రాష్ట్రంలో గ్రామీణ పేదల సంఘం చేస్తున్న భూపోరాటాలు, ఇండ్ల స్థలాల, ఉద్యమవిస్తరణ, భవిష్యత్ కార్యాచరణ పై దిశానిర్దేశం చేసారు. రోజురోజుకు నిత్యావసర సరుకుల ధరలు, నిరుద్యోగం పెరిగిపోతోందని అన్నారు. సమస్యలను పరిష్కరించలేని పాలకవర్గాలు ప్రజలకు రాయితీల రూపంలో ఎన్నికల వాగ్దానాలు ప్రకటించి పబ్బం గడుపుతున్నాయని అన్నారు.దశాబ్దాలుగా కాంగ్రెస్, కాంగ్రెసేతర ప్రభుత్వాలు భూ సమస్యను పరిష్కరిస్తామని చెప్పి అనేక చట్టాలు తెచ్చినా, భూసంస్కరణలు తీసుకొచ్చినా ఫలితం లేకుండా పోతోందన్నారు. నేటికీ సీలింగు భూములు, భూదాన భూములు, గిరిజనుల భూములు భూస్వామ్య వర్గం చేతుల్లోనే మూలుగుతున్నాయని ఆరోపించారు. అనేక వాగ్దానాలతో అధికారంలోకొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలన్నీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి పోలెబోయిన ముత్తయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు నేతావత్ రాందాస్, రాష్ట్రకార్యవర్గ సభ్యులు కొనకంచి వీరభద్రం, గన్నెబోయిన వీరేశం, మొగిలిచర్ల వీరస్వామి, వివిధ జిల్లాల కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



వితంతువులను చిన్నచూపు చూడొద్దు

- బాలవికాస ప్రతినిధి రమ

నవతెలంగాణ-ఎలకతుర్తి

వితంతువులను చిన్న చూపు చూడొద్దని, బాలవికాస ప్రతినిధి రమ అన్నారు. ఆదివారం మండలంలోని చింతలపల్లి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. మహిళలు, వితంతువుల కు అందరూ చేయూతనందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో,బాలవికాస్ మండల కోఆర్డినేటర్ శోభా, పద్మ, రూప వివో ఏబిఅమీన, సభ్యులు పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల చేయూత

నవతెలంగాణ - శాయంపేట

మండలంలోని కొత్తగట్టుసింగారం గ్రామానికి చెందిన ఆరూరి రమేష్ తండ్రి ఎల్లస్వామి అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించాడు. రమేష్‌తో పాటు 2009 - 10 పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం సందర్శించి ఎల్లస్వామి చిత్రపటానికి పూలమాలేసి నివాళులు అర్పించారు. అనంతరం రూ.13 వేల ఆర్థిక సహాయం అందించి చేయూతనందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు హరికాంత్, రమేష్, నాగరాజు, వినయ్, శ్రుతన్, సాగరిక, వినీత పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-వేలేరు

వేలేరు మండల పరిధి 9వ వార్డుకు చెందిన సార లక్ష్మి మృతిచెందింది. విషయం తెలుసుకొన్న యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేలేరు మాజీ ఉపసర్పంచ్ సద్దాం హుస్సేన్ ఆదివారం ఆమె మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.3000 ఆర్థికసాయం అందజేశారు. సద్దాం హుస్సేన్ వెంట మాజీ వార్డు మెంబర్ బైరి అనిల్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అక్కల శంకర్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అక్కల ప్రశాంత్, ప్రదానకార్యదర్శి జెట్టి అరవింద్, యువజన నాయకులు అజయ్ కూరపాటి శ్రీకాంత్ మహేందర్, కపాసాగర్, శంకర్, రాజేష్, రమేష్, శ్రీకాంత్, సలీం, రఫీ, తదితరులు పాల్గొన్నారు.



బ్యాడ్మింటన్-2024 టోర్నమెంట్ ప్రారంభం

నవతెలంగాణ - హసన్‌పర్తి

వరంగల్ జిల్లా బ్యాడ్మింటన్ టోర్నమెంట్- 2024 బాలురు, బాలికలు, పురుషులు, మహిళల కోసం జూన్ 23 నుండి 25 వరకు నిర్వహించనున్న పోటీలు కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల ఇండోర్ స్టేడియంలో ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా హైదరాబాద్ ఏఎస్పీ పి శోభన్‌కుమార్ హాజరై పోటీలను ప్రారంభించి మాట్లాడారు. ప్రతి క్రీడాకారునికి పోరాట పటిమ తప్పనిసరి అవసరమన్నారు. ప్రముఖ క్రీడాకారిణి పీవీ సింధు సిద్ధాంతాన్ని తప్పనిసరిగా పాటించాలని సూచించారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయి బ్యాడ్మింటన్ టోర్నీల్లో పాల్గొన్న క్రీడాకారులు ఎందరో ఉన్నారని వారి స్ఫూర్తి విజయానికి దారి తీస్తుందన్నారు. అనంతరం బ్యాట్ వైస్ ప్రెసిడెంట్, జనరల్ సెక్రటరీ, కిట్స్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రొఫెసర్ పి రమేష్ రెడ్డి మాట్లాడుతూ మూడు రోజులలో 26 రకాల ఆటలు, క్రీడా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అండర్-11, అండర్-13, అండర్-15, అండర్-17 అండర్-19 బాలురు, బాలికలు, పురుషులు, మహిళలు పాల్గొంటారని తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా 130 మంది క్రీడాకారులు టోర్నీలో చురుకుగా పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ బ్యాట్ మెంటన్ అసోసియేషన్ కోశాధికారి డి.నాగకిషన్, డాక్టర్ ఎస్.మోహన్ రావు, వరంగల్ జిల్లా బ్యాట్ మెంటన్ అసోసియేషన్ సభ్యులు, కిట్స్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అధినేత డాక్టర్ ఎం.శ్రీనివాస్ రెడ్డి, కొమ్ము రాజేందర్, డాక్టర్ కె.శ్రీధర్, ప్రొఫెసర్ ఎల్.సుధీర్ రెడ్డి, జి.కిషోర్, కె.హన్మంత రావు, భాస్కర్, కృష్ణవేణి, ఎం.శైలజ, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి.ప్రభాకరా చారి, 230 మంది క్రీడాకారులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

రైతు రుణమాఫీ పట్ల ప్రభుత్వానికి కృతజ్ఞతలు

నవతెలంగాణ లింగాలఘనపురం

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఏకకాలంలో రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,తెలంగాణ మంత్రి మండలి రైతులకు రుణమాఫీ చేయాలని తీర్మానం చేసిన సందర్భంగా ఆదివారం రాత్రి ప్రభుత్వానికి సాంస్కృతిక సేన రాష్ట్ర కార్యదర్శి నేలపోగుల ఎంపీటీసీ డాక్టర్ గుగ్గిళ్ల నర్సయ్య కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. గ్రామ శాఖ అధ్యక్షులు గైని ప్రవీణ్ ఆధ్వర్యంలో యుత్ కాంగ్రెస్ నాయకులతో కలిసి బాణాసంచాలు పేలుస్తూ సీట్లు పంచుతూ సంబరాలు చేసుకున్నారు. నాయకులు, కార్యకర్తలు, రైతులు, మహిళలు గ్రామస్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాలొన్నారు.



పగిడిపల్లి శ్రీనివాస్ మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి

నవతెలంగాణ-జనగామ

జనగామ పట్టణానికి చెందిన మూడో విడత ఇందిరమ్మ ఇండ్ల స్థలాల సాధన పోరాట కమిటీ సభ్యుడు పగిడిపల్లి శ్రీనివాస్ ఆకస్మికంగా మరణించడం ఇందిరమ్మ ఇండ్ల స్థలాల సాధన పోరాట కమిటీకి అలాగే, సీపీఐ(ఎం) నిర్వహించే ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. ఆదివారం తెల్లవారుజామున 3గంటల సమయంలో పగిడిపల్లి శ్రీనివాస్ ఆకస్మికంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న పార్టీ పట్టణ కమిటీ ప్రతినిధి బృందం వారి ఇంటికి వెళ్లి శ్రీనివాస్ భౌతికదేహంపై పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షతన జరిగిన సంతాప కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి మాట్లాడారు. 2012-13లో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం మూడో విడత ఇందిరమ్మ ఇల్లు పట్టాలిచ్చి స్థలాలు చూపించలేదు అన్నారు. కానీ, గత బీఆర్ఎస్ పాలకులు పేదలకు దక్కాల్సిన ఇందిరమ్మ స్థలాలను ఇతర అవసరాలకు గుంజుకునే యత్నం చేసిందన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని తమ పార్టీ ఆరు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సాధన పోరాట కమిటీలో శ్రీనివాస్ భార్య పగిడిపల్లి బాలమణి కమిటీ సభ్యురాలుగా ఉండి అనేక పోరాటాలలో పాల్గొన్నారని గుర్తు చేశారు. శ్రీనివాసు తన భార్యను ప్రోత్సహించి ముందుకు నడిపించేవాడని తెలిపారు. అలాగే సీపీఐ(ఎం) ప్రజా ఉద్యమాలకు తోడ్పాటు అందించేవాడని గుర్తు చేశారు. వారి కుటుంబానికి పార్టీ పక్షాన ప్రగాఢ సానుభూతి తెలిపి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం, పందిళ్ళ కళ్యాణి, నాయకులు కొమ్ముగళ్ళ మణి, దుసరి అండాలు, జనగామ జిల్లా పూసల సంఘం నాయకులు పన్నీరు సత్యం, తుపాకుల బాలనారాయణ, పగిడిపల్లి చంద్రమౌళి, పన్నీరు వెంకటరాములు, సిడిపెల్లి శ్రీనివాస్, పన్నీరు భానుచందర్, వీరితోపాటు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.



బొగ్గు గనుల ప్రయివేటీకరణ ఆపాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు

నవతెలంగాణ-జఫర్‌గడ్

కేంద్ర ప్రభుత్వం బొగ్గు గనుల వేలాన్ని ఆపి, బొగ్గు బ్లాక్ లను నేరుగా సింగరేణికే కేటాయించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు అన్నారు. ఆదివారం పార్టీ మండల కమిటీ సమావేశం మండల కేంద్రంలో మండల కమిటీ సభ్యు డు వడ్లకొండ సుధాకర్ అధ్యక్షతన జరిగింది.

ముఖ్య అతిథిగా రాపర్తి రాజు హాజరై మాట్లాడుతూ రాష్ట్రా నికి మణిహారంగా ఉన్న సింగరేణి సంస్థను దివాలా తీయించే విధంగా కేంద్రంలో మోడీ ప్రభుత్వం బొగ్గు బ్లాక్‌ల వేలంను ప్రారంభించిందని మండిపడ్డారు. బొగ్గు బ్లాక్‌లను నేరుగా సింగరేణి కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రం నుంచి కేంద్రం లో బొగ్గు గనుల శాఖ మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి హైదరాబా దులోనే ఈ ప్రక్రియను ప్రారంభించడం ఆందోళన కరమని విమర్శించారు. ఒకవైపు బొగ్గు బ్లాక్‌ల వేలం వేస్తూ మరోవైపు సింగరేణి ప్రైవేటీకరించమని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి బుకాయిస్తున్నారని మండి పడాడ్రు. వేలంను రద్దు చేసి సింగరేణికి అప్పగించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పాలనలో రెండు ప్రైవేటు సంస్థలకు కేంద్రం కట్టబెట్టిన రెండు బొగ్గు గనులు కూడా తిరిగి సింగరేణికి అప్పగించాలని డిమాండ్ చేశారు. బీజేపీ ప్రభుత్వం రాష్ట్ర సంపాదన ప్రైవేటు సంస్థలకు కట్టబెడుతుందని విమర్శించారు. బొగ్గు బ్లాకులు ప్రవేటికరణలో రాష్ట్ర ప్రభుత్వం నామమాత్రంగా డిమాండ్ చేయడం తగదని మోడీ ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ గుండెకాయ సింగరేణి కాపాడుకునేందుకు రాష్ట్ర ప్రజలు కార్మికులు, కర్షకులు ఉద్యమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి రాపర్తి సోమయ్య, మండల కమిటీ సభ్యులు కాట సుధాకర్, గుండెబోయిన రాజు, ఎండీ షబానా, ఎస్కే ఇక్బాల్, నల్ల తీగల శ్రీను, నక్క యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.



'ఎస్జీటీలకు ప్రమోషన్లు ఇవ్వాలి'

నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్


గత ముఖ్యమంత్రి అసెంబ్లీ సమావేశాల్లో ప్రకటించిన 10 వేల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయ (పీఎస్‌హెచ్ఎం) పోస్టులు మంజూరు చేయకుండా మాట తప్పారని, ప్రస్తుత ప్రభుత్వం అయినా అట్టి పదివేల పీఎస్ హెచ్ఎం పోస్టులు మంజూరు చేసి, ఎస్జీటీ లకు పదోన్నతి ఇచ్చి భర్తీ చేయాలని టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీనివాస్ ఆదివారం ప్రకటనలో కోరారు. విద్యా రంగంలో ప్రాథమిక పాఠశాలలు కీలక పాత్ర పోషిస్తాయని, ప్రాథమిక స్థాయిలో విద్య సరిగ్గా అందితేనే ఆ విద్యార్థి భవిష్యత్తులో రాణిస్తాడని అన్నారు. ఇందుకు ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఒక ప్రధానోపాధ్యాయుడు, ప్రతి తరగతికి ఉపాధ్యా యుడు చొప్పున స్టాఫ్ ప్యాటర్న్ ఉండాలన్నారు. గత ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా 10వేల పీఎస్ హెచ్ఎం పోస్టులు మంజూరు చేసి, పీఎస్ హెచ్ ఎం అర్హతల విషయంలో ఎన్‌సిటీఈ విధించిన నిబంధనలను సవరించి, డీఈడీ, బీఈడి అర్హతలు కలిగిన ఎస్జీటీలకు కామన్ సీనియారిటీ పద్ధతిలో ప్రమోషన్లు కల్పించి భర్తీ చేయాలని కోరారు. ప్రస్తుతం జరుగుతున్న ప్రమోషన్లలో ప్రమోషన్ పొంది విధులలో చేరని వారి ఖాళీలను గుర్తించి మిగిలిన ఉపాధ్యాయులకు అవకాశం ఇవ్వాలన్నారు. ప్రస్తుత ప్రభుత్వం పాఠశాల విద్యారంగాన్ని గాడిన పెట్టాలని కోరారు.

కవిత్వంలో మన అస్తిత్వ మూలాలు కనిపించాలి

కేంద్ర సాహిత్య యువ పురస్కార గ్రహీత తగుళ్ల గోపాల్

నవతెలంగాణ-జనగామ

కవిత్వంలో మన అస్తిత్వ మూలాలు కనిపించాలని కేంద్ర సాహిత్య యువ పురస్కార గ్రహీత తగుళ్ల గోపాల్ అన్నారు. ఆదివారం జనగామలో కవులు కళాకారుల ఐక్యవేదిక, శ్రీశ్రీ కళావేదిక జనగామ జిల్లా కమిటీ సంయుక్త అధ్వర్యంలో లగిశెట్టి ప్రభాకర్ రచించిన "రేపటి వెలుగులు" "నవ్య నానీలు" ఈ రెండు పుస్తకాల ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఐక్యవేదిక కన్వీనర్ జి కృష్ణ అధ్యక్షత వహించగా గోపాల్ మాట్లాడారు. అనంతరం నవ్య నానీలు పుస్తకాన్ని కవయిత్రి పోచం సుజాత ఆవిష్కరించారు. రేపటి వెలుగు కవితా సంకలనం పుస్తక సమీక్షను కవి హృదయ సాహిత్య వేదిక అధ్యక్షులు పెట్లోజు సోమేశ్వ రాచారి సమీక్షించారు. మరో పుస్తకం నవ్య నానీలు అభ్యుదయ కవి కోడం కుమారస్వామి సమీక్షించారు.



సామాన్యుల పక్షనా కవిత్వం రాయాలి

కవులు సామాన్యుల పక్షనా కవిత్వం రాయాలని ప్రముఖ సాహిత్య విమర్శకురాలు దాసోజు లలిత అన్నారు. ముఖ్య అతిథిగా ఆమె హాజరై మాట్లాడారు. దేశానికి వెన్నుముక ఆయన చేతి వృత్తులను కాపాడుకోవాలన్నారు. రేపటి వెలుగు కవిత సంపుటిని లగిశెట్టి సుజాతకు అంకితం ఇచ్చారు. మరొక అతిథి కవి తారల వేదిక అధ్యక్షులు నజీర్, డాక్టర్ లింగంపల్లి రామచంద్ర, కొలిపాక బాలయ్య, సాంబ రాజు యాదగిరి, పొనగంటి రామమూర్తి, సాదిక్ అలీ,అయిలా సోమనర్సింహచారి, గుగ్గిల్ల నర్సయ్య, పొట్టబత్తిని భాస్కర్, చిలుమోజు సాయికిరణ్, డాక్టర్ వేముల సదానందం, అంబాల శివనాథ్ గౌడ్, నక్క సురేష్ ,అంకాల సోమయ్య, గొలుసుల ఎల్లయ్య, చాపల మహేందర్, మాన్యపు బుజేందర్ ,కొట్టే శ్రీలత, బుదారపు లావణ్య, ఉప్పల వసంత తదితరులు పాల్గొన్నారు.




ధరల నియంత్రణలో కేంద్రం విఫలం

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాస రావు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

పెరిగిన ధరలను నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాస రావు అన్నారు. ఆదివారం హనుమకొండ బాల సముద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా సమితి సమావేశం జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన తక్కళ్లపల్లి శ్రీనివాస రావు మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరలతో పాటు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెరిగి సామాన్యులకు మోయలేని భారంగా మారిందని అన్నారు. ప్రస్తుతం కూరగాయల ధరలు కూడా ఆకాశాన్నంటాయని అన్నారు. టమాట, పచ్చి మిర్చి కిలో రూ. 100కు చేరుకున్నాయని అన్నారు. పేదలు, మధ్య తరగతి వర్గాలకు అందు బాటులో లేకుండా ధరలు పెరిగినా కేంద్ర ప్రభుత్వం నియంత్రణ చర్యలు చేపట్టడం లేదని అన్నారు. పెరిగిన ధరలను నియంత్రించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 26న జిల్లా వ్యాప్తంగా ధర్నాలు, నిరసనలు నిర్వహించ నున్నట్లు తెలిపారు. అన్ని మండల కేంద్రాలలో ఈ ధర్నాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, మండ సదాలక్ష్మి, జిల్లా నాయకులు కర్రె లక్ష్మణ్, ఉట్కూరి రాములు, మునిగాల బిక్షపతి, నకీర్త ఓదెలు, బాషబోయిన సంతోష్, వేల్పుల సారంగపాణి, జక్కు రాజు గౌడ్, కొట్టెపాక రవి, ఏశబోయిన శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలభిషేకం







నవతెలంగాణ-కొడకండ్ల

ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సీఎం రేవంత్ రెడ్డి అమలు చేశారు. దీంతో ఆదివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బస్టాండ్ చౌరస్తా వద్ద పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే ఇన్‌చార్జి ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు సురేష్ నాయక్‌తో పాటు వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వివిధ గ్రామాలకు చెందిన గ్రామ పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

రైతు రుణమాఫీ నిర్ణయం హర్షణీయం...

బచ్చన్నపేట : తెలంగాణ రాష్ట్రంలోని రైతులకు ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ ఇచ్చిన హామీ మేరకు ప్రకటించినందుకు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు పిన్ని కావ్యశ్రీరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులకు ఇచ్చిన మాట తప్పకుండా, కేబినెట్ సమావేశంలో ఆగష్టు 15వ తేది లోపు ఏకకాలంలో రైతులకు రుణమాఫీకి ఆమోదం తెలుపడం పట్ల రైతులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదేళ్లలో నాలుగు విడుతల్లో రుణ మాఫీ చేస్తామని చెప్పి, రైతులకు పూర్తి స్థాయిలో మాఫీ చేయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షపాతి అని, ప్రభుత్వ నిర్ణయం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, వ్యవసాయ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి,ఎంపి చామల్ల కిరణ్ కుమార్ రెడ్డికి, డిసిసి అధ్యక్షుడు కొమ్మురి ప్రతాప్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఆయనవెంట కాంగ్రెస్ పార్టీ మహిళ మండల అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, మాజీ సర్పంచి నల్లగోని కవిత, మహిళ నాయకులు వేణు వందన, తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

తరిగొప్పుల : రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు వంగల యాదగిరిగౌడ్ ఆదివారం అన్నారు. మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశానుసారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రుణమాఫీ పై సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. పార్టీ మండల నాయకులు, గ్రావ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తాడిచెర్ల జీపీ కార్యదర్శి, కారోబార్‌పై చర్యలు తీసుకోవాలి

అంబెడ్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తాండ్ర మల్లేష్

నవతెలంగాణ-మల్హర్‌రావు

తాడిచెర్ల పంచాయతీ కార్యదర్శి, కారొబార్‌లపై జిల్లా పంచాయతీ ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని భూపాలపల్లి జిల్లా అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షుడు తాండ్ర మల్లేష్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. గ్రామపం చాయతీలో పని చేస్తున్న పారిశుధ్య కార్మికున్ని తన సొంత పనుల కోసం కాపురం శివారుకు గ్రామ కార్యదర్శి, కారోబార్‌లు పంపించారని అన్నారు.అక్కడ పని చేస్తున్న క్రమంలో గ్రామ పంచాయితీ కార్మికునికి తేలు కుట్టగా కార్యదర్శి, కారొబార్‌లు ఓ ప్రైవేటు ప్రాక్టీషనర్ వద్ద ప్రథమ చికిత్స చేయించి, అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారన్నారు. పారిశుద్ధ్య కార్మికునికి ఏదైనా ప్రమాదం జరిగితే కార్మికుని కుటుంబం రోడ్డున పడేదన్నారు. ఈ విషయంపై సంబంధించిన జిల్లా ఉన్నతాధికారులు స్పందించి విచారణ జరిపించి భాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇంకా అనారోగ్యంతో ఉన్న కార్మికుడికి మెరుగైన వైద్యం చేయిం చాలన్నారు. ఇక ముందు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు.



ఎంపీ డాక్టర్ కడియం కావ్యను, ఎమ్మెల్యే శ్రీహరిని కలిసిన డాక్టర్ కృష్ణ

నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్

వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్యను, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి కడియం శ్రీహరిని ఆదివారం పీసీసీ డాక్టర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బొల్లేపల్లి కృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. రఘునాథపల్లి మండలం కోమళ్ల గ్రామానికి చెందిన డాక్టర్ కృష్ణ జనగామ జిల్లా కేంద్రంలో హనుమకొండ రోడ్డులో ఎస్ఎస్‌కె ఆస్పత్రిని నిర్వహిస్తూ ప్రముఖ వైద్యులుగా కొనసాగుతున్నారు. ఆయన చాలా కాలంగా కాంగ్రెస్ పార్టీలో చురుకుగా వ్యవహరిస్తూ పలు సేవా, స్వచ్ఛంద కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తూ వస్తున్నారు. ఎంపీ, ఎమ్మెల్యేను కలిసిన సందర్భంలో ఆయా నియోజకవర్గాల్లోని రాజకీయ పరిస్థితులపై కొద్దిసేపు చర్చించారు.

ఆత్మీయ సన్మానం



నవతెలంగాణ-తరిగొప్పుల

మండల పరిధి మరియాపురం గ్రామంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం సభ్యులు గ్రామానికి అనేక సేవలు చేస్తున్నారు. గ్రామంలోని అగాపే బాప్టిస్ట్ చర్చి పాస్టర్ ఏనుగుల చిరంజీ , సంఘం కార్య శోధకుల ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ బీరెడ్డి జార్జి రెడ్డి, ఉప సర్పంచ్ చాట్ల జోసెఫ్ పాలక వర్గ సభ్యులను గ్రామ కార్యదర్శి అమనగంటి మహేందర్‌ను ఆదివారం సన్మానించి, షీల్డ్‌లు బహుకరించారు. అగాపె ఇంటర్ ఫేత్ మినిస్ట్రీస్ డైరెక్టర్ కె ఎం.జాన్, సంఘం సభ్యులు కలిసి సామాజిక సేవలో నిత్య కృషివలుడు అయిన కెఎం జాన్ చేసిన సేవలకు గుర్తుగా మరియాపురం గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, గ్రామ పాలక వర్గం, గ్రామ పంచాయతి సిబ్బంది సన్మానించారు.

కార్యకర్త కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలోని రామవరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త పెంతల సురేందర్ తల్లి అనారోగ్యానికి గురై ఆదివారం తెల్లవారుజామున మృతిచెందింది. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం మండల అధ్యక్షుడు సురేష్ నాయక్ ఆధ్వర్యంలో ఆమె భౌతిక ఖాయంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబానికి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కొడకండ్ల పట్టణ అధ్యక్షుడు రవీందర్, రామవరం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మానసిక ప్రశాంతతకు యోగా..



నవతెలంగాణ-లింగాలఘనపురం

యోగ మానసిక ప్రశాంతతకు దోహదపడుతుందని యోగ గురువు ఓద్ది ఆంజనేయులు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఉన్న స్వామి వివేకానంద పార్క్ ధ్యాన , యోగ శిక్షణ శిబిరంలో మూడవ రోజు యోగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

'దళితబంధు నిధులు విడుదల చేయాలి'

నవతెలంగాణ-మహాదేవపూర్

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దళితబంధు పథకానికి ఎంపికైన లబ్ధిదారులకు నిధులు విడుదల చేయాలని కాటారం బీజేపీ మండల అధ్యక్షులు బండం మల్లారెడ్డి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మంతెన చిరంజీవి కోరారు. ఆదివారం కాటారం మండల కేంద్రంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... బీఆర్ఎస్ ప్రభుత్వం దళిత బంధు పథకం నిబంధన ప్రకారం ఎంపిక చేసినట్లు తెలిపారు. దళిత బంధు నిధులను కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేయకుండా జాప్యం చేస్తుందని పేర్కొన్నారు. దళిత బంధు నిధులను వెంటనే విడుదల చేయకుంటే ఎమ్మార్పీఎస్, బీజేపీ ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర దళిత బంధు సమితి జిల్లా అధ్యక్షులు సంపత్ మహారాజ్, ఉపాధ్యక్షులు వేమునూరి జక్కయ్య ప్రధాన కార్యదర్శి పులి రామన్న, చకినారపు చందు, మందంపల్లి మమత, బొడ్డు రాజబాబు, చిట్యాల సమ్మయ్య, మంతెన సమ్మయ్య, లింగాల రామన్న, మెరుగు లక్ష్మణ్, సమ్మయ్య పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల, అగ్నిమాపకేంద్రం ఏర్పాటు చేయాలి

ఎంసీపీఐ(యూ) ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-గూడూరు

మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలని గోడపత్రికలు వాల్ పోస్టర్స్ ఎంసీపీఐ(యు)పార్టీ గూడూరు మండల కమిటీ ఆధ్వర్యంలో కొమరంభీం విగ్రహం ముందు ఆవిష్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎంసీపీఐ(యూ) మహబూబాద్ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ గూడూరు మండల విద్యార్థులకు ఇంటర్ విద్య తర్వాత డిగ్రీ చదువుల కోసం నర్సంపేట మహబూబాద్ ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందని, వేసవికాలంలో అగ్ని ప్రమాదాలు సంభవించి ప్రజలు ఆర్థికంగా నష్టపోతున్నారని ప్రజల ఆస్తుల రక్షణ నిమిత్తం మండల కేంద్రంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో ఎంసీపీఐ(యూ) పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్ పాల్గొన్నారు.

ఆగని రేషన్ బియ్యం అక్రమ దందా



నవతెలంగాణ-గార్ల:

రేషన్ బియ్యం అక్రమదందా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఉన్నతాధికారులు ఎన్ని సార్లు హెచ్చరించి కేసులు నమోదు చేసిన రేషన్ బియ్యం అక్రమ దందా ఆగడం లేదని పలువురు అరోపిస్తున్నారు. మండలంలో గత కొంత కాలంగా రేషన్ బియ్యం కొనుగోలు దారులు యథేచ్ఛగా గ్రామాలలో తిరుగుతూ అక్రమంగా రేషన్ బియ్యం కొనుగోలు చేస్తున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం చౌక దుకాణాలలో రేషన్ కార్డు లబ్ధిదారులకు ఉచితంగా ఇస్తున్న దోడ్డు బియ్యాన్ని చాల మంది తినడం లేదు. దీనిని అసరగా చేసుకుని కొందరు వ్యాపారస్తులు కొంత మంది వ్యక్తుల ను కేటాయించుకోని గ్రామాలలో ఇంటింటికి తిరుగుతూ రేషన్ బియ్యాన్ని కిలో 6-8 రూపాయలకు కొనుగోలు చేసి అయా గ్రామాలలో ఇండ్లలో నిల్వ చేసుకుని ఆటోలు, ట్రాలీ ల ద్వారా గుట్టు చప్పుడు కాకుండా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నట్లు మండల ప్రజలు అరోపిస్తున్నారు.



రేషన్ డీలర్ల డివిజన్ అధ్యక్షుడికి సన్మానం

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మహబూబాబాద్ డివిజన్ రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు, కేసముద్రం రేషన్ డీలర్ సంఘం ప్రెసిడెంట్, మహబూబాబాద్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో 23సార్లు రక్తదానం చేసిన గొర్రె వెంకన్నను ఘనంగా సన్మానించారు.ఆదివారం ఆయనను మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆహ్వానించి కేసముద్రం మండల రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల జిల్లా, మండల కమిటీల అధ్యక్షులు పాల్గొన్నారు.

అమ్మపేరుతో మామిడి మొక్క నాటిన శ్రీనివాస్

నవతెలంగాణ కేసముద్రం రూరల్



మండలంలోని కోరుకొండపల్లి గ్రామంలో పర్యావరణ దినోత్సవ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ పిలుపు మేరకు 'ఏక్ పేడ్ మా కే నామ్' కార్యక్రమంలో భాగంగా అమ్మ పేరుపై మామిడి మొక్క నాటినట్టు పైండ్ల శ్రీనివాస్ తెలిపారు.

క్రీడలను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-మరిపెడ

తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ హైదరాబాద్ వారి ఆదేశానుసారం హైదరాబాద్ హకీంపేట స్కూల్‌లో 2024-25సంవత్సరానికిగాను 01-09-2015 నుండి 31- 08 -2016 మధ్య జన్మించిన బాల బాలికలకు నాలుగవ తరగతి నందు ప్రవేశం కొరకు ఎంపికలు మరిపెడ మండల స్థాయిలో ఈ నెల 25-06-2024 మంగళవారం జడ్పీహెచ్ఎస్ మరిపెడ క్రీడా ప్రాంగణంలో ఉదయం 10 గంటల నుండి నిర్వహించనున్నట్టు తెలిపారు. మండల స్థాయిలో ఎంపిక కాబడిన బాల బాలికలకు మాత్రమే జిల్లా స్థాయిలో జూన్ 29, 2024న మహబూబాబాద్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో జిల్లాస్థాయి ఎంపికలు నిర్వహించబడుతాయని జిల్లా యువజన క్రీడల అధికారి బి. అనిల్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

లంబాడి ఐక్యవేదిక దోర్నకల్ ఇన్చార్జిగా ప్రవీణ్ నాయక్

నవతెలంగాణ-మరిపెడ

మహబూబాద్ జిల్లా దోర్నకల్ నియోజకవర్గం మరిపెడ మండలం ఎలమంచిలి తండ గ్రామపంచాయతీకి చెందిన బానోతు ప్రవీణ్‌నాయక్‌ను లంబాడి ఐక్యవేదిక రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు రమేష్ నాయక్, దోర్నకల్ నియోజకవర్గం ఇన్చార్జిగా నియమించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ నాయక్ మాట్లాడుతూ లంబాడీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్, రాష్ట్ర కోఆర్డినేటర్ రమేష్ నాయక్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

క్రీడా పాఠశాలల్లో ప్రవేశాలకు ఎంపిక

నవతెలంగాణ-పెద్దవంగర

క్రీడా పాఠశాలల్లో 4వ తరగతి ప్రవేశాల కోసం ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు ఎంఎస్ఓ బుధారపు శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పోర్ట్స్ స్కూల్లో 4వ తరగతి ప్రవేశాల కోసం ఈ నెల 25న మండల స్థాయి ఎంపిక పోటీలను మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. హకీంపేట, కరీంనగర్, అదిలాబాద్‌లోని క్రీడా పాఠశాలల్లో చేరేందుకు 2015, సెప్టెంబర్ ఒకటి నుంచి 2016, ఆగస్ట్ 31మధ్య జన్మించిన వారు అర్హులని తెలిపారు. ఎంపికలకు హాజరయ్యే విద్యార్థులు ఆధార్‌కార్డు, స్టడీ సర్టిఫికెట్, జనన ధ్రువీకరణ పత్రం, మూడవ తరగతి ప్రోగ్రెస్‌కార్డు, కుల ధ్రువీకరణ పత్రాలను తీసుకురావాలని, స్కిల్‌టెస్ట్ ఆధారంగా ఎంపిక ప్రక్రియ చేపట్టనున్నట్లు తెలిపారు.



శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

సీఐ శ్రీనివాస్, ఎస్సై తాజొద్దీన్

నవతెలంగాణ-ఏటూరునాగారం (ఐటిడిఏ)

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదుని చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని సీఐ అనుముల శ్రీనివాస్, ఎస్సై తాజొద్దీన్ అన్నారు. కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంలో భాగంగా ఆదివారం మండలంలోని గోగుపల్లి గ్రామంలో ప్రజలతో మాట్లాడారు. గోగుపల్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని వారు ప్రదానంగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామన్నారు. వర్షాకాలం వస్తున్నందున శిథిలావస్థలో ఉన్న ఇళ్లల్లో నివాసం ఉండకూడదన్నారు. వర్షాలకు గోడలు పూర్తిగా తడిసిపోయి కూలిపోయే ప్రమాదం ఉందని, తడిసిన గోడలు, కరెంటు పోల్స్ ముట్టుకోవద్దన్నారు. మలేరియా, ఇతర జ్వరాల పట్ల జాగ్రత్తలు వహించాలన్నారు. మందులు, కనీస అవసరాలు సమకూర్చే విధంగా కషి చేస్తామన్నారు. స్వార్థప్రయోజనాల కోసం అసాంఘిక శక్తులు గొత్తి కోయగుడాల అమాయక ప్రజలకు మాయమాటలు చెప్పి బలి చేస్తున్నార న్నారు. ప్రతి ఒక్కరు ఈ విషయాన్నీ గమనించి అసాంఘిక శక్తులకు ఎవరు కూడా ఆశ్రయం ఇవ్వొద్దని కొత్త వ్యక్తులు తమ గూడాలకు వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ఆదివాసీ ప్రజలకు పోలీసులు ఎప్పుడూ తోడుగా ఉంటారుని, పోలీసులకు శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలందరూ సహకరించాలని అన్నారు. వాగులు పొంగి వాగు ఉదతంగా ప్రవహించే అవకాశం ఉందని, అలాంటి సమయంలో ఎవరూ అటవీ గ్రామాల వైపు వాగుల వైపు వంకల వైపు వేటకు వెళ్లొద్దని సూచించారు. కార్యక్రమంలో సివిల్, సీఆర్‌పీఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.

జక్కి ప్రభాకర్ మరణం బాధాకరం

పైడాకుల అశోక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు

నవతెలంగాణ-గోవిందరావుపేట

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జక్కి ప్రభాకర్ మతి బాధాకరమని ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ అన్నారు. ఆదివారం చల్వాయి కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు వేల్పుల ప్రకాష్‌తో అశోక్ ఫోన్లో మాట్లాడి విచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వేల్పుగొండ ప్రకాష్ మాట్లాడుతూ అశోక్ ఆదేశానుసారం ప్రభాకర్ మతదేహంపై కాంగ్రెస్ జెండా కప్పి అంతిమ నివాళులు అర్పించడం జరిగిందన్నారు.జక్కి ప్రభాకర్ లేని లోటు ఎవరు తీర్చలేనిదని చెప్పి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు.

పంచాయితీలకు అడ్డాగా ప్రభుత్వ హై స్కూల్

పలువురు విద్యావేత్తల అసహనం

చర్యలు తీసుకోవాలంటూ ప్రజల వేడుకోలు



నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూర్ మండల కేంద్రంలో ఉన్న జడ్పీఎస్ఎస్ ఉన్నత పాఠశాల రోజురోజుకు అసాంఘిక కార్యకలాపాలకు, పంచాయతీలకు అడ్డాగా మారిపోతుంది. మండలంలోని ఏ గ్రామంలో ఎక్కడ ఏ సమస్య ఉన్న కూర్చుని చర్చించుకుని పంచాయతీలు పెట్టుకోవడానికి, తీర్మానాలు చేసుకోవడానికి పాఠశాల వేదిక కావడంతో పలువురు విద్యావంతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించాల్సిన ఆవరణంలో పాఠశాలకు గేటు తాళం వేయకపోవడంతో ఇష్టానుసారంగా ప్రతి ఒక్కరూ ఆవరణలోకి వచ్చి పంచాయతీలు చేయడం మల, మూత్ర విసర్జన చేస్తుండటంతో ఆవరణ మొత్తం దుర్గంధం వెదజల్లుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఓ గ్రామంలో భూ సమస్య తలెత్తడంతో ఆదివారం పాఠశాల ఆవరణంలో గొడవకు దిగిన ఇరువర్గాలు ఒక తరుణంలో ఒకరిపై ఒకరు దాడికి పాల్పాదారు. ఇంత జరుగుతున్నా కూడా పాఠశాల యాజమాన్యం, ప్రజాప్రతినిధులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇకనైనా ఇలాంటి కార్యక్రమాలు జరగకుండా జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఘనంగా ముత్యాలమ్మ పండుగ





నవతెలంగాణ-మరిపెడ

ముత్యాలమ్మ తల్లి చల్లని చూపులతో వానలు సకాలంలో కురిసి పంటలు సమద్ధిగా పండాలని, రైతన్నల ఇంట పంట సిరులు కురియాలని ప్రభుత్వ విప్, దోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రునాయక్ ఆకాంక్షించారు. ఆదివారం ఆయన మరిపెడ మండలంలోని మూలమర్రి తండాలో ఇరిగేషన్ డీఈ భూక్య రాములు, తండావాసుల ఆధ్వర్యంలో జరిగిన ముత్యలమ్మ పండుగకు ముఖ్యఅతిథిగా హజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు గిరిజనులు సంప్రదాయ నత్యాలు చేస్తూ స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ఆలయానికి చేరకుని ప్రత్యేక పూజలు చేశారు. అక్కడే ఉన్న తండా వాసులతో కాసేపు మాట్లాడారు. స్థానికంగా ఉన్న సమస్యలు తెలుసుకున్నారు.వాగుపై ఉన్న చెక్ డ్యాంల గురించి ఆరాతీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముత్యాలమ్మ దీవెనలతో కాలం సమద్ధిగా కావాలని, పంట దిగుబడులు పెరిగి రైతన్నలకు శుభం కలుగాలన్నారు. ఈ సందర్భంగా తండాకు చెందిన మహిళల సంప్రదాయ బద్దంగా బోనాలు ఎత్తుకుని ఆలయానికి చేరుకున్నారు. అనంతరం ఆలయం చుట్టు మూడు ప్రదక్షణలు చేసి తల్లికి బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మరిపెడ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరా రెడ్డి, కాంగ్రెస్ నాయకులు తేజావత్ నెహ్రు, తేజావత్ భరత్ కుమార్, కందిబండ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

పాడి పంటలు సమృద్ధిగా పండాలి

ముత్యాలమ్మ దీవెనలతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని, కాలం సమయానికి వచ్చి జలాశాలల్లోకి నీరు చేరాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు పొంగులేటి ప్రసాద్‌రెడ్డి అన్నారు. మండలంలోని మూలమర్రి తండాలో జరిగిన ఇరిగేషన్ డీఈ భూక్య రాములు ఆధ్వర్యంలో జరిగిన ముత్యాలమ్మ పండుగకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తొలుత తండాలో శోభాయాత్రగా కోలాటాలు, సంప్రదాయ నత్యాలతో ఆయనకు తండా వాసులు, నాయకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆలయం వద్దకు చేరుకున్న ఆయన ముత్యాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పొంగులేటి ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ఈ ఏడాది వర్షాలు సకాలంలో కురిసి పాడి పంటలు సమద్ధిగా పండాలని, రైతులకు పంటలో అధిక దిగుబడులు వచ్చి మేలు చేకూరాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయం వద్ద ఏర్పాటు చేసి తేజావత్ అఖిల్ ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నాయకులతో కలిసి ప్రారంభించారు. ఆయన వెంట కాంగ్రెస్ జిల్లా నాయకులు కొంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, మరిపెడ మాజీ సర్పంచ్ పానుగోతు రాంలాల్, నాయకులు తేజావత్ నెహ్రు, తేజావత్ భరత్, భూక్య వెంకన్న, ఇరిగేషన్ ఎస్ఈ కే. వెంకటేశ్వర్‌రావు, డిప్యూటి ఎస్ఈ డి. భద్రు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.యంధాన్ కుమార్, డీఈఈలు జే. ఖాసీం, డిప్యూటీ డీఈఈ జీ. రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

తానంచర్లలో నాయకుల ఘన స్వాగతం..

మూలమర్రి తండాలోని ముత్యాలమ్మ పండుగకు ముఖ్యఅతిథిగా హాజరైన పొంగులేటి ప్రసాద్ రెడ్డిని తానంచర్ల నాయకులు పాశం నరేష్ రెడ్డి, నల్లు శ్రీకాంత్ రెడ్డి, ఎంపీటీసీ గుగులోత్ రమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. తొలుత ఆయనకు శాలువా కప్పి పుష్పగుచ్చం అందించి సత్కారించారు. అనంతరం సుమారు 300మంది బైక్ ర్యాలీగా తానంచర్ల నుంచి మూలమర్రి తండా వరకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొండి సోమయ్య, రాచకొండ అంజి, ఈర్ల రవి, రహీం పఠాన్, సీత భద్రయ్య, ఎర్ర భిక్షం, కొమ్ము అశోక్, పాలేపాక యల్లయ్య, కావటి కొమురయ్య, బోడపట్ల నరేష్, మద్దెల గణేష్, మద్దెల నరేష్, పోస్టు నరేష్, చిట్టిమల్ల రమేష్, యువకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'వందేమాతరం' ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాసం



నవతెలంగాణ-తొర్రూరు

వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదేండ్లుగా బడిబాట సందర్భంగా అక్షరాభాస్యం నిర్వహిస్తుందని, ఈ ఏడాది కూడా బాసరా నుంచి పూజ చేసిన పలకలు, ప్రసాదాలను వెయ్యి పాఠశాలలకు అందించినట్టు ఫౌండేషన్ ఫౌండర్ రవీంద్ర తెలిపారు. ఆదివారం ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక నితిన్ భవన్లో సామూహిక అక్షరాభ్యాసాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బడిలో చేరిన పేద బిడ్డలకు బాసర నుండి పలకలు, ప్రసాదాలు అందచేసి అక్షరాబ్యాసం చేయించడానికి ఉపాధ్యాయులుకు పలకలను, ప్రసాదాలను అందివ్వడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు అక్షరాబ్యాసం చేయించాలనుకున్న ప్రధానో పాధ్యాయులు నితిన్ భవన్‌లోని పలకలు తీసుకెళ్లాలని రవీంద్ర తెలిపారు. రెండు రోజులుగా ఉమ్మడి వరంగల్ జిల్లాలతో పాటు యాదాద్రి, భువనగిరి, కొత్తగూడం, భద్రాద్రి జిల్లాలకు చెందిన ఉపాధ్యాయులకు పలకలు, ప్రసాదాలు పంపిణీ చేయబడుతుందని, వీలైనంత తొందరగా ఈ నెల 26వ తేదీ వరకు పలకలు తీసుకోవాలని, ఈ నెల 30న అక్షరాభ్యాసం నిర్వహించాలని కోరారు. పలకలు కావాల్సిన వారు పూర్తి సమాచారం కోసం 9177148158 ఈ నంబర్‌ను సంప్రదించాలని అన్నారు.

ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు కృషి చేస్తా

కిసాన్ పరివార్ అధినేత భూపాల్ నాయక్



నవతెలంగాణ-మరిపెడ

రైతులకు ధర కల్పించడానికి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేస్తానని, ఎన్నికల ముందు కార్యకర్తలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తానని కిసాన్ పరివార్ అధినేత నూనావాత్ భూపాల్‌నాయక్ అన్నారు. ఉత్తర ప్రదేశ్‌కు చెందిన ప్రముఖ స్వామీజీ, సనాతన ధర్మ ఫౌండేషన్ చైర్మన్ శ్రీ నారాయణ నంద్‌గిరి మహారాజ్‌తో సమావేశంలో పాల్గొన్నారు. ఆదివారం మహబూబాబాద్ జిల్లా దోర్నకల్ నియోజవర్గంలో సూదినపల్లి గ్రామం భూపాల్ నాయక్ ఫామ్ హౌస్‌లో నిర్వహించిన సమావేశంలో ఏడు మండల ఇన్చార్జిల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భూపాల్‌నాయక్ మాట్లాడుతూ దోర్నకల్ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, ఏ కష్టం వచ్చినా మీకు నేనున్నానని అన్నారు.. యువతకు భవిష్యత్ భరోసా ఇవ్వడానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నానని పేర్కొన్నారు. ఏదైతే ఎన్నికల ముందు హామీ ఇచ్చానో కచ్చితంగా నెరవేరుస్తానని తెలిపారు. రైతులకు గిట్టుబాటు ధర పెంచడానికి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తున్నానని, రైతులను రాజుగా చూడడమే తన లక్ష్యమని భూపాల్ నాయక్ తెలిపారు. దోర్నకల్ నియోజకవర్గ కేంద్రాన్ని అభివద్ధి చేయడమే ఎజెండా అని తెలిపారు. కార్యక్రమంలో విష్ణునాయక్, ఎడెల్లి వెంకన్న, గుగులోతు శివవర్మ నాయక్, వెంకటేశ్వర్లు, రామ్మూర్తినాయక్, గణేష్, రాందాస్, గోపి, సుమన్, తదితరులు ఉన్నారు.

లక్ష్మణ్‌నాయక్ సేవలు యువతకు ఆదర్శనీయం

మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్



నవతెలంగాణ-ఇనుగుర్తి

బడుగు బలహీనవర్గాల కుటుంబాలకు లక్ష్మణ్‌నాయక్ చేసిన సేవలు మరుపురానివని మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. మండలంలోని చిన్ననాగారం గ్రామంలో ఎంపీటీసీ గుగులోతు లక్ష్మణ్ నాయక్ విగ్రహాన్ని మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ లక్ష్మణ్ నాయక్ గ్రామానికి తమ పదవి కాలంలో ప్రతి పేదవాడికి ప్రభుత్వ పథకాలు అందించారు. భౌతికంగా మన మధ్యలో లేకపోయినా తాను చేసిన సేవలు మనకు గుర్తుండేలా చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లికుదురు జెడ్పీటీసీ మేక పూతల శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి, మండల పార్టీ అధ్యక్షుడు పరిపాటి వెంకటరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు మద్దెల సుధాకర్, మాజీ తొర్రూర్ పిఏసిఎస్ వైస్ చైర్మన్ కసర బోయిన విజయ్ యాదవ్ టిఆర్ఎస్ నాయకులు బైరు కొమురయ్య, భూక్య బాలాజీ, బైరు భద్రయ్య యాకూబ్, సురేష్, హరి ప్రసాద్, రవి నాయక్ కుటుంబ సభ్యులు భార్య గుగులోత్ నీలాబాయి, కుమారుడు నితీష్ కుమార్, కూతురు ఇంద్రప్రియా కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



మొలకెత్తని మొక్కజొన్న విత్తనాలు

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

మండలంలోని చీకటాయపాలెం గ్రామానికి చెందిన తొర్రూర్ మండల మాజీ ఎంపీపీ గంపల శంకరయ్య తనకున్న 3ఎకరాల భూమిలో మొక్కజొన్న విత్తనాలు నాటారు. ఈ నెల 5న తొర్రూర్‌లోని శ్రీలక్ష్మి ఫర్టిలైజర్ షాపులో జినెక్స్ కంపెనీ అనే మొక్కజొన్న విత్తనాలను మూడు ప్యాకెట్లకు రూ. 1400 రూపాయలు చొప్పున రూ. 4200 పెట్టి కొనుగోలు చేశాడు. గత పది రోజుల క్రితం మొక్కజొన్న విత్తనాలను వేయడంతో అవి మొలకెత్తక రైతు తీవ్రంగా నష్టపోయాడు. ఇదేమిటని షాపు యజమానిని ప్రశ్నిస్తే రైతుపై షాపు యజమాని దుర్భాషలాడుతూ దూషించినట్టు ఆరోపించారు. మొలకెత్తని మొక్కజొన్న విత్తనాల రైతుల పరిస్థితి చూసి మిగతా రైతులు ఆందోళన చెందుతున్నారు. వ్యవసాయాధికారుల అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఫర్టిలైజర్ షాపు యజమానులు నకిలీ విత్తనాలను అధిక లాభం వచ్చే వాటిని రైతులకు విక్రయిస్తూ రైతులను నిండా ముంచుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు ఫర్టిలైజర్ షాపు యజమానిపై,కంపెనీపై చర్యలు తీసుకొని నష్టపరిహారం చెల్లించాలని రైతు వేడుకుంటున్నారు.



కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం

నవతెలంగాణ-తొర్రూరు

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంతో సబండ వర్గాలకు న్యాయం జరుగుతుందని పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం తోరూరు పట్టణ కేంద్రంలో గాంధీ సెంటర్ వద్ద సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీనే నిలబెట్టుకుంటుందన్నారు. రైతులకు ఏక కాలంలో 2 లక్షల రూపాయల రుణమాఫీ చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సంతోష్, మెరుగు మల్లేశం గౌడ్, మహిళా కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నెల్లికుదురు : సీఎం రేవంత్‌రెడ్డి రైతులకు ఏకకాలంలోనే రెండు లక్షల రుణమాఫీ చేస్తానని ప్రకటించడం పట్ల హర్ష వ్యక్తం ప్రకటిస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి రుణపడి ఉంటామని కాంగ్రెస్ పార్టీ నెల్లికుదరు మండల ప్రచార కార్యదర్శి ఎండీ మౌలానా అన్నారు.

గార్ల : తెలంగాణ ప్రభుత్వం ఆగస్టు 15వ తేదీన రైతులకు రెండు లక్షల రూపాయల రుణాలను మాఫి చేస్తామనిప్రకటించడం హర్షనీయమని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధనియాకుల రామారావు అన్నారు. పాంథనిక వర్తక సంఘం భవనంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రామారావు మాట్లాడారు. సమావేశంలో కాంగ్రెస్ జిల్లా, మండల నాయకులు గుండా వెంకటరెడ్డి, గంగావత్ రాంసింగ్, బి.సుందర్, యాకూబ్ పాష,బి.హతిరాం, కె.కుమార్,మీరా పఠాన్, వశ్యా,బి.రవి, జి.వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.



ఎల్లన్న 28వ వర్ధంతి

నవతెలంగాణ-బయ్యారం

భూమికోసం, ముక్తి కోసం, సాగిన గోదావరిలోయ ప్రతిఘటనోద్యమ బాటసారి ఎల్లన్న అని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మైదాన మండల కమిటీ కార్యదర్శి మాదంశెట్టి నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు రామగిరి బిక్షంలు అన్నారు. ఆదివారం స్థానిక గద్దం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రంలో ఎల్లన్న 28వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూల మాలతో నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ..ఎల్లన్న తన జీవితం కాలం పీడిత తాడిత ప్రజల కోసం పని చేశారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ జిల్లా అధ్యక్షుడు తుడు వీరభద్రం, పార్టీ సీనియర్ నాయకులు బిరెడ్డి సంగన్న, జరిపోతుల బుచ్చయ్య, కొదుమూరి నాగేశ్వరరావు, కూనూరి యుగేందర్, రెడ్డి మల్ల విశ్వనాథం, నేతకాని రాకేష్, ఊకే శేషు, నిడికొండ మహేష్, ఏనుగుల మురళీ తదితరులు పాల్గొన్నారు.

గార్ల : కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికీ అప్పుడు ఎండగడుతూ ప్రజల సమస్యలపై పోరాటాలు చేయడమే ఎల్లన్న కు ఇచ్చే నివాళులు అని న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి జి.సక్రు అన్నారు.మండల కేంద్రంలోని ఎన్‌డి కార్యాలయంలో ఆదివారం వీరభద్రం అధ్యక్షతన జరిగిన చంద్ర కష్ణ మూర్తి (ఎల్లన్న) స్మారక సభలో ఆయన మాట్లాడారు. ముందుగా ఎల్లన్న చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నాయకులు మంగీలాల్, మనోహర్, భద్రాజీ, మంగయ్య, శ్రీను,సక్రు ఉన్నారు.



మృతుడి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-ఇనుగుర్తి

ఈ నెల 15న మండల కేంద్రంలో మాజీ ఎంపీటీసీ దీకొండ ఐలయ్య అనారోగ్యంతో మృతి చెందగా వారి కుమారులు ప్రభాకర్, సతీష్, కుమార్తె సరితలను గౌడ కౌండిన్య సంక్షేమ సంఘం సభ్యులు పరామర్శించారు. ఐలయ్య చిత్రపటం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఆర్థికసాయం చేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు కూటికంటి మధుగౌడ్, ప్రధాన కార్యదర్శి గండు అశోక్, కోశాధికారి వేముల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గండు అజయ్, సంయుక్త కార్యదర్శులు కూటికంటి కిరణ్, కార్యవర్గ సభ్యులు వేముల వీరేష్, బుర్ర మధు, ప్రవీణ్, శ్రీనివాస్,కిరణ్, నరేందర్ పాల్గొన్నారు.

బొగ్గు బ్లాక్‌ల ప్రయివేటీకరణను అడ్డుకుంటాం

ఐఎన్టీయూసీ నాయకులు జోగ బుచ్చయ్య

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

కేంద్ర ప్రభుత్వం నిర్వహించే సింగరేణి బొగ్గు బ్లాకుల ప్రైవేటీకరణను అడ్డుకుంటామని సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్(ఐఎన్‌టీయూసీ) భూపాలపల్లి బ్రాంచ్ ఉపాధ్యక్షులు జోగ బుచ్చయ్య వెల్లడించారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఐఎన్‌టీయూసీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఎన్ని కుయుక్తులు పన్నినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో ఐఎన్టియుసి కార్మిక సంఘం సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నేతృత్వంలో తెలంగాణ బొగ్గు బ్లాకులను కాపాడుకునేందుకు పోరాడతామని అన్నారు. తెలంగాణ నుండి కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రిగా నియామకమైన కిషన్ రెడ్డి తెలంగాణ బొగ్గు బ్లాకులు సింగరేణికే దక్కేలా చూడాలని డిమాండ్ చేశారు. సింగరేణికి అన్యాయం చేయాలని చూస్తే సహించేది లేదని అన్నారు. కార్మికుల పక్షాన కార్మిక సంఘంగా అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని ధర్నాలు, రాస్తారోకోలు చేపడతామని హెచ్చరించారు.



కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం కొలువుదీరి రోజులు గడవకముందే బొగ్గు బ్లాక్‌లు ప్రైవేటు వరం చేయడానికి టెండర్లను పిలవడం దారుణమని అన్నారు. కార్మిక సంఘాలు, రాష్ట్ర ప్రభుత్వం అడ్డు పడడంతో తాత్కాలికంగా నిలువరించడం, కొన్ని రోజులు ఆగాక మళ్ళీ తెరమీదకి తేవడం లాంటి నాటకాలు కట్టిపెట్టాలని హితవు పలికారు. బేషరతుగా తెలంగాణలోని బొగ్గు బ్లాకులను సింగరేణికి అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండ సంపత్, పొనగంటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



గిరిజనుల అభివృద్ధికి ఉద్యమించాలి

సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం

జిల్లా అధ్యక్షుడు గణేష్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

గిరిజన జాతి అభివద్ధికి ఉద్యమించాలని, సింగరేణి కార్మిక హక్కుల కోసం ఐక్య పోరాటం చేయాలని సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు భూక్య గణేష్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సింగరేణి గిరిజనుల సంక్షేమ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భూపాలపల్లి లోనే కాకుండా సింగరేణి వ్యాప్తంగా రెండు గ్రూపులుగా ఉన్న సింగరేణి గిరిజనుల సంక్షేమ సంఘం ఐక్యంగా కార్మికుల హక్కుల కోసం రాజ్యాంగ బద్ధంగా ఎన్నికలు నిర్వహించి అధ్యక్షులను కార్యదర్శులను అందరం ఎన్నుకుందామని అన్నారు. రెండు సంఘాలు ఒకటి గా ఏర్పడడం కోసం సింగరేణి సీఎండీ బలరాంనాయక్, ఎస్టి జాతీయ కమిషన్ సభ్యులుగా ఎన్నికైన జాటోత్ హుస్సేన్ నాయక్‌కు సమస్యను వివరించామని తెలిపారు. జిల్లావ్యాప్తంగా గిరిజనుల సంక్షేమ సంఘం ఏకీకరణ కోసం కృషి చేస్తున్నామని అయినా మరో సంఘంలో ఉన్న నాయకులు వారి స్వలాభం కోసం సమస్యను జటిలం చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ అజ్మీర శంకర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర రాంబాబు, వైస్ ప్రెసిడెంట్ రూప్ సింగ్ నాయక్, అజ్మీర శంకర్ నాయక్, ఇస్లావత్ మోతిలాల్ నాయక్, కోశాధికారి వీరన్న పాల్గొన్నారు.

ముగిసిన జిల్లాస్థాయి బాల్ బ్యాడ్మింటన్ క్రీడలు



నవతెలంగాణ-గణపురం

యంగ్ స్టార్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిర్వహించిన జయశంకర్ భూపాలపల్లి జిల్లాస్థాయి ఇన్విటేషన్ బాల్ బ్యాడ్మింటన్ క్రీడలు ఆదివారం ముగిసాయి. ఫైనల్ క్రీడలు మండల కేంద్రా నికి చెందిన బాల్ బ్యాడ్మింటన్ టీం క్రీడాకారులకు బాల్ బ్యాడ్మింటన్ గౌరవ అధ్యక్షుడు మాడిశెట్టి రవీందర్ ఆధ్వర్యంలో బీజేపీ మండల అధ్యక్షుడు జిట్టబోయిన సాంబయ్య బహుమతులు ప్రదానం చేశారు. జిల్లాలోని వివిధ గ్రామాల నుండి మొత్తం 10 బాల్ బ్యాడ్మింటన్ టీంలు, క్రీడాకారులు పాల్గొన్నారు. మండల కేంద్రానికి చెందిన బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులు ప్రథమ బహుమతి, నైన్ పాక క్రీడాకారులు ద్వితీయ బహుమతి సాధించారు. టోర్నమెంట్ కు హాజరైన క్రీడాకారులకు అన్నదానం దాతగా కంచర్ల సతీష్, బహుమతుల దాతగా జిట్టబోయిన సాంబయ్య చేయూత అందించారు. అనంతరం గెలుపొందిన క్రీడాకారులకు,ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా సాంబయ్య మాట్లాడుతూ క్రీడాకారులు గెలు పోటములతో సంబంధం లేకుండా రానున్న రోజుల్లో మరింత ప్రతిభ సాధించేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బాల్ బ్యాడ్మింటన్ అధ్యక్షుడు మాడిశెట్టి రవీందర్ ,ఎంపీటీసీ మోటపోతుల శివశంకర్ గౌడ్, బ్యాడ్మింటన్ క్రీడాకారులు ముక్కెర సుఖేందర్, కల్లూరి సతీష్, జిట్టబోయిన సదయ్య, రాజు, అంజద్ పాషా మోటపోతుల చందర్ గౌడ్,గుడాల తిరుపతి ఎన్నిండ్ల, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

25,26,27 తేదీల్లో రాష్ట్ర విద్యా వైజ్ఞానిక రాజకీయ శిక్షణ తరగతులు : ఏఐఎస్ఎఫ్



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఈనెల 25, 26, 27వ తేదీన కరీంనగర్ జిల్లాలో రాష్ట్రస్థాయి విద్యా వైజ్ఞానిక రాజకీయ శిక్షణ తరగతులు రాష్ట్ర కమిటీ నిర్వహిస్తుందని, విజయవంతం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్ కోరారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కొమురయ్య భవనంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నేరెళ్ల జోసెఫ్ మాట్లాడుతూ... ఈ శిక్షణ తరగతులకు యూనివర్సిటీ ప్రొఫెసర్లు హాజరవుతున్నారని అన్నారు.ప్రభుత్వాలు అవలంభిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై భవిష్యత్తులో పోరాటాలు నిర్వహించడానికి ఈ శిక్షణ తరగతులు దోహద పడతాయని తెలిపారు. మోడీ తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేసారు. నీట్ పరీక్ష పత్రాలు లీకేజ్ చేసిన బాధ్యులను కఠినంగా శిక్షించి మళ్లీ పరీక్ష నిర్వహించాలని కోరారు. శిక్షణ తరగతులకు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాసర బోయిన ఓంకార్, ఇందారపు అరవింద్, గోలి లావణ్య, గడ్డం స్వరూప, రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

రైతులు సుభిక్షంగా ఉండాలి

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలం అన్నారం గ్రామంలోని శ్రీ సీతరామచంద్ర ఆలయంలో ఏరువాక పౌర్ణమి సందర్భంగా వర్షాలతో వాగులు, చెరువులు నిండాలని రైతులు సుభిక్షంగా ఉండాలని శనివారం ప్రత్యేక పూజలు చేశారు. డీసీసీ ఉపాధ్యక్షులు, అన్నారం ఎంపీటీసీ మంచినీళ్ల దుర్గయ్య మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ ప్రకటించదని హర్షం వ్యక్తం చేశారు. త్వరలో రైతు భరోసా నిధులు కూడా రైతుల ఖాతాలో జమ చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- **ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

నవతెలంగాణ-భూపాలపల్లి

రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, రైతును రాజును చేయడమే లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఏక కాలంలో రూ.2లక్షల వరకు రుణమాఫీ నిర్ణయాన్ని హర్షిస్తూ ఆదివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం



చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మా ట్లాడుతూ... అప్పుల్లో ఉన్న రైతులకు ఈ రుణమాఫీ ఎంతో మేలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్య క్షుడు, ట్రేడ్ కార్పొరేషన్ చైర్మెన్ అయిత ప్రకాష్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, జిల్లా నాయకులు బుర్ర కొమురయ్య, అంబాల శ్రీనివాస్, సాంబమూర్తి, కౌన్సిలర్లు దాట్ల శ్రీనివాస్, ముంజల రవీందర్, పిల్లలమర్రి శారద నారాయణ, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు, కార్యక ర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ముస్లింల అభివద్ధికి పెద్దపీట : ఎమ్మెల్యే

మసీదు నిర్మాణానికి శంకుస్థాపన

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ముస్లింల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణరావు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రం లోని సుభాష్ కాలనీలో రూ. 15లక్షలతో మసీదు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అన్ని కులాలను మతాలను గౌరవించే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ప్రభుత్వాలు కులాలతో మతాలతో రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి కోసం చూస్తున్నాయని, వాళ్లను కనిపెట్టాల్సిన అవసరం ఉందన్నారు. హిందువులకు దేవాలయాలు, క్రిస్టియన్లకు చర్చిలు, ముస్లింలకు మసీదులు, షాదిఖానా, ఖబరస్తాన్ నిర్మాణం చేపడతామన్నారు. కులమత బేధాలు లేకుండా అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చారు. అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వానికి అండగా ఉండాలని కోరారు. డీసీసీబీ



చైర్మన్ అయిత ప్రకాష్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్, కౌన్సిలర్లు దాట్ల శ్రీనివాస్, ముంజల రవీందర్, సజ్జనపు స్వామి, శిరూప అనిల్, కాంగ్రెస్ నాయకులు బుర్ర కొమురయ్య, అంబాల శీను, ముస్లిం మైనార్టీ నాయకులు అహ్మద్ పాషా, బాబు మియా, హుస్సేన్,కరీం, తదితరులు పాల్గొన్నారు.

చర్చ సాగేనా ?

- **నేడు మండల పరిషత్ చివరి సమావేశం**
- **అరకొర నిధులతో**

ముగియనున్న పదవీకాలం

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని గ్రామీణ ప్రాంతాల సమస్యల పరిస్కారనికి మండల పరిషత్ ప్రధాన వేదికగా నిలుస్తోంది. మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో చర్చించిన సమస్యలను పరిష్కరించడంతో పాటు మండల అభివృద్ధికి అవసరమైన ప్రణాళికల రూపకల్పనలోనూ పాత్రను పోషిస్తోంది. ఇంతటి ప్రాధాన్యత కలిగిన మండల పరిషత్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నామమాత్రంగా మారింది. గడిచిన ఐదేండ్లలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూపాయి అందకపోవడం, కేంద్రం నుంచి సైతం అరకొర నిధులే రావడంతో మండల అభివృద్ధిపై పాలకవర్గం ముద్ర కనిపించకుండా పోయింది. ప్రజా సమస్యలపై చర్చించి, వాటి పరిస్కారనికి భరోసా కల్పించాల్సిన అధికార, విపక్ష సభ్యులు పరస్పర విమర్శలు తావివ్వకుండా, మొక్కుబడిగా సమావేశాలు నిర్వహించినప్పటికి మండల అభివృద్ధికి మాత్రం తనవంతుగా మండల పరిషత్ అధ్యక్షుడు చింతలపల్లి మలహల్ రావు కృషి ఎనలేనిది. ప్రతిపక్షంలో అప్పటి మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సహకారంతో ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్‌తోపాటు ఉన్నతాధికారులను కలుస్తూ మెరుగైన రవాణా, విద్య, వైద్యం అందరికి అందేలా పోరాటం, మండల స్థాయి అధికారులను, ప్రజాప్రతి



నిధులను ఎప్పటికప్పుడు సమన్వయ పరుస్తున్నాడు. సభ్యులు సమావేశాలకు హాజరయ్యేలా చూస్తూ సమావేశాలు సాఫీగా నిర్వహించడం మరో విశేషం. ప్రభుత్వంలో అడుగుపెట్టిన ఆరు నెలల్లోనే ప్రస్తుత మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో రైతులకు పొలాల వద్దకు వెళ్ళేందుకు మట్టి, సీసీ రోడ్లతో రవాణా సౌకర్యాలు, ముఖ్యంగా కిషన్‌రావుపల్లి నుంచి అటవీప్రాంతం మీదుగా భూపాలపల్లి జిల్లా కేంద్రానికి రోడ్డు మార్గం అయ్యేలా ప్రయత్నం చేసున్నారు. ఈ క్రమంలోనే పదవీకాలం వచ్చేనెల 5తో ముగియనుంది. ఈ క్రమంలో నేడు సోమవారం నిర్వహించనున్న సర్వసభ్య సమావేశం ఈ పాలక వర్గానికి చివరిది కానుంది. ఈ సమావేశంలోనైనా ప్రజా పరిషత్ సభ్యులు సమస్యలపై చర్చించి భరోసా కల్పిస్తారా ? లేక సభ్యుల సన్మానాలతోనే ముగిస్తారా అనేది ఆసక్తికరంగా మారింది.

సమసమాజ స్థాపనే సీపీఐ(ఎం) లక్ష్యం

- **జిల్లా కార్యదర్శి బందు సాయిలు**

నవతెలంగాణ-భూపాలపల్లి

సమసమాజ స్థాపనే సీపీఐ(ఎం) లక్ష్యం అని, భూమి, భుక్తి, విముక్తి ఎర్రజెండా పార్టీల ద్వారానే సాధ్యం అని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి బందు సాయిలు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని శ్రామిక భవనంలో నిర్వహించిన రాజకీయ శిక్షణ తరగతులకు మొదటిరోజు గడప శేఖర్ ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు. ముందుగా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పోలం రాజేందర్ మాట్లాడారు. అనంతరం జరిగిన సమావేశానికి జిల్లా కార్యదర్శి బందు సాయిలు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజలందరికీ ఆర్థిక సమానత్వం ఏర్పడాలన్నారు. విద్యా వైద్యం ప్రజలందరికీ ఉచితంగా అందాలని, ప్రైవేటు పాఠశాలలను, ప్రవేటు ఆస్పత్రులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వమే పరిశ్రమలని స్వాధీనం



చేసుకుని కొత్త పరిశ్రమల్ని ఏర్పాటు చేయాలన్నారు. అందరికీ ఉపాధి అవకాశాలు కల్పించాలని, శ్రమకు తగ్గ ఫలితం అందించాలన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలందరికీ అవగాహన కల్పించడం కోసమే ఈ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. పోరాడి తెచ్చుకున్న ఉపాధి హామీ, సమాచార హక్కు, అటవీ హక్కు చట్టాలను కేంద్ర బీజేపీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు పోరాడి తెచ్చుకున్న చట్టాలను నాలుగు కోడ్లుగా చేసి యజమానులకు అనుకూలంగా కార్మికులకు వ్యతిరేకంగా చట్టాలు రూపొందించిందన్నారు. రాష్ట్రంలో ఉన్న సింగరేణి మందమర్రి ఏరియా శ్రావణ్‌పెల్లి బొగ్గు బ్లాక్‌ను ప్రయివేటు వ్యక్తులకు అప్పగించడం వేలం వేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. వాటిని సింగరేణికే అప్పగించాలని డిమాండ్ చేశారు. సింగరేణి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, సింగరేణి ప్రాంతంలో బొగ్గు బ్లాకులను వేలం వేయొద్దని, బొగ్గు బ్లాక్ లను సింగరేణికే అప్పగించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 28న జిల్లా కేంద్రంలో ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు వెలిశెట్టి రాజయ్య , ఆకుదారి రమేష్, మేకల మహేందర్, దువ్వల భారత అక్క, ధనంజయ్, కోసరి రమేష్, కొడాలి అశోక్, వెలిశెట్టి ప్రమీల, ప్రభాకర్, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ చైర్మెన్ రామారావుపై మరోసారి అనర్హత వేటు ?

- **కేడీసీసీ బ్యాంకులో రుణం చెల్లించక డిఫాల్టర్ ఐనందుకేనా ?**

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సింగిల్ విండో చైర్మన్ చెప్యాల రామారావుపై మరోసారి డీసీఓ అధికారులు పీఏసీఎస్ సభ్యుడిగా అనర్హత వేటు వేసినట్లుగా తెలుస్తోంది. పీఏసీఎస్ పాలకవర్గం 15-2-2021న ప్రమాణస్వీకారం చేశారు. సరిగ్గా సంవత్సరంన్నర తరువాత అవినీతి ఆరోపణలపై 27-11-2022న చైర్మెన్ రామారావు సస్పెన్షన్ అయిన విషయం తెలిసిందే. అధికారులు వైస్ చైర్మెన్‌కు చైర్మెన్‌గా బాధ్యతలు అప్పగించారు. సంవత్సరం కాలం తరువాత రామారావు కోర్టుకెళ్ళి ఆర్డర్ తెచ్చుకొని ఇటీవల చైర్మన్ పదవి చేపట్టారు. పదవీ చేపట్టిన కొన్ని నెలలకే మళ్ళీ సస్పెన్షన్ వేటు పడడం గమనార్హం. అయితే సొసైటీకి అనుబంధ కేడీసీసీ బ్యాంకులో రైతులకు రుణాలు ఇప్పించి, వారు సకాలంలో రుణాలు చెల్లించేలా చూస్తూ, సొసైటీ అభివృద్ధికి పాటుపడాల్సిన చైర్మెన్ సొసైటీలో సభ్యుడై ఉండి సహకార చట్టా



నికి విరుద్ధంగా 28-2-2021న రూ.5 లక్షల గృహ రుణం తీసుకొని సకాలంలో చెల్లించకపోవడంతో డిఫాల్టర్ అయ్యారు. దీనికి తోడు 26-2-2024న సింగిల్ విండో డైరెక్టర్ ఇప్ప మొండయ్యతోపాటు పలువురు సభ్యులు ఇటీవల డిసిఓకు చేసిన పిర్యాదు చేశారు. విచారణ చేపట్టిన డిసిఓ శైలజ 21న సొసైటీలో సభ్యుడుగా చైర్మెన్‌పై అనర్హత వేటు వేసినట్లుగా శనివారం సహకార చట్టం 1964 యాక్ట్ 1(బి), సెక్షన్ 15(డీ) ప్రకారం రామారావును సస్పెన్షన్ చేస్తున్నట్టు ఉత్తర్వులు జారీ చేశారు. పాలకవర్గం పదవి కాలం మరికొన్ని నెలల్లో ముగియనున్న నేపథ్యంలో చైర్మన్ పదవి మళ్ళీ ఎవరిని వరించునో వేచి చూడాల్సిందే. కాగా తాడిచెర్ల పీఏసీఎస్ అదినుంచి వివాదాస్పదం కావడం విశేషం.

సీఎం, మంత్రి చిత్ర పటాలకు పాలాభిషేకం

నవతెలంగాణ-మహదేవపూర్

తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ రైతు రుణమాఫీ ప్రక్రియ ప్రారంభించి ఆమోదం తెలిపిన సందర్భంగా ఆదివారం మహాదేవపూర్ మండల కేంద్రంలోని శ్రీపాద చౌక్ వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి కాంగ్రెస్ ఆధ్వర్యంలో రైతు లు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో



బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు, సహకార బ్యాంకు చైర్మెన్ చల్ల తిరుపతి రెడ్డి, జెడ్పీటీసీ అరుణ శ్రీనివాస్, సహకార బ్యాంక్ మాజీ చైర్మన్ వమన్ రావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వరప్రసాద్, అశోక్ రావు, కోట సమ్మయ్య కృష్ణరావు, నాగరాజు, ఉస్మాన్ రఘుపతిరావు, కృష్ణ మూర్తి, కలిమ్, రాజమౌళి, చేకూర్తి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి వర్క్ షాప్...

పాల్గొన్న జిల్లా న్యాయవాదులు



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

తెలంగాణ స్టేట్ జ్యుడీషియల్ అకాడమీ ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి వర్క్ షాప్‌లో జిల్లా న్యాయవాదులు పాల్గొన్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని బండ్లగూడలోని తెలంగాణ స్టేట్ పోలీస్ అకాడమీలో రెండు రోజుల శిక్షణా తరగతులు ఏర్పాటు చేశారు. రెండు రోజుల పాటు జరిగే శిక్షణ తరగతులలో జయశంకర్ జిల్లా బార్ అసోసియేషన్ పక్షాన జిల్లా న్యాయవాదులు ఎండి.రఫి, కేరవేణి చిరంజీవి, మంగళపల్లి రాజ్‌కుమార్, ఆరెల్లి వెంకటస్వామి, రేపాల సంతోష్ న్యాయవాదులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ శిక్షణ తరగతులకు హాజరయ్యేందుకు అవకాశం కల్పించిన జయశంకర్ జిల్లా బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కునూరి సురేష్ కుమార్, జనరల్ సెక్రెటరీ బల్ల మహేందర్ గార్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్ల ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో 1989-90 బ్యాచ్ 10వ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం తాడిచెర్ల పాత హైస్కూల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అలనాటి పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. 34 సంవత్సరాల క్రితం విద్య బోధన, బుద్ధి మాటలు నేర్పిన గురువులను పిలుపించుకొని వారిని ఘనంగా సన్మానించారు. అప్పటి గురువులు, పూర్వ విద్యార్థులు జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అప్పటి గురువులు,పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

అ'పూర్వ' సమ్మేళనం



నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000-01 బ్యాచ్ 10వ తరగతి పూర్వవిద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఒకచోట చేరి వారి అనుభవాలు నెమరువేసుకున్నారు. 25 సంవత్సరాల తర్వాత కలుసుకున్న వారంతా ఒకరికొకరు పలకరించుకొని వారి జీవన స్థితిగతులు పంచుకుని ఆనందంగా గడిపారు. అనంతరం ఆనాటి ఉపాధ్యాయులు కప్పల నర్సయ్య, పుప్పాల రామారావు, సామంతుల వీరయ్య, నాంపల్లి రామ్మోహన్ రాజును సత్కరించి జ్ఞాపికలను అందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు నారగాని కిషోర్, మామిడి అశోక్, బొచ్చు శంకర్, గండి స్వప్న, రావుల విజయ, గోపాల్, రావుల అరుణ, ఇంజపల్లి ప్రవీణ్, ఆరు ముళ్ల ప్రభాకర్, నాగరాజ్, చిరంజీవి శ్రీధర్, శివ, సజన, తిరుమల, ఉమ, తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ ఫౌండేషన్ చేయూత



నవతెలంగాణ-మహాదేవపూర్

భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం కోటంచ గ్రామానికి చెందిన సిద్ధ నర్సియ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. గతంలో కూడా అతని భార్య భద్రమ్మ మృతిచెందింది. బాధిత కుటుంబ సభ్యులను ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి ఆదివారం పరామర్శించి రూ.5000 ఆర్థికసాయం అందజేశారు. ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సంబరాతి పోషన్న, రేగొండ మండలం ఇన్‌చార్జి ఆకుల ప్రతాప్, కోటంచ గ్రామ ఇన్‌చార్జి కట్ల జగన్, చిట్యాల మండల ఇన్‌చార్జి రాజునాయక్, యూత్ ఇన్‌చార్జి రాజు, చందు, తదితరులు పాల్గొన్నారు.